RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 240 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శనివారం 04-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## ఐపిఎస్ అధికారిణి కుమారుడికి డ్రగ్స్ పాజిటివ్



హైదరాబాద్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి): గచ్చిబౌలి పీఎస్ పరిధిలోని పలు పబ్బుల్లో ఈగల్ బృందం తనిఖీలు నిర్వహించింది. కొండాపూర్‌లోని క్వాక్ ఎరీనా పబ్‌లో మొత్తం 64 మందికి డ్రగ్ టెస్టు నిర్వహించగా.. 8 మందికి డ్రగ్ పాజిటివ్‌గా తేలింది. వీరిని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రగ్ పాజిటివ్‌గా తేలిన వారిలో ఏపీకి చెందిన ఓ మహిళా ఐఏఎస్ అధికారి కుమారుడు ఉన్నట్లు తెలుస్తోంది.



# రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

- పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం
- నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని మిగతా 2లో..

## బిఆర్‌ఎస్‌లో ఇంటి గొడవలు

బిజెపిలో రాముడి రాజకీయం... రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది

ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం... టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



మంచిర్యాల, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి మిగతా 2లో..

## అప్పుడు వారు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు

సివిల్‌కోడ్‌పై అమిత్‌షా



గోల్‌పాడా, ఏప్రిల్ 3 (ఆర్ఎన్ఎ): అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాజపా అగ్ర నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. గోల్‌పాడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కీలక వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి ద్వారా అడ్డుకునే వీలు ఉంటుందన్నారు. "ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అస్సాం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. మోదీ నాయకత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారు" అని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఇటీవల మేఘాలయలో తలెత్తిన ఉద్రిక్తతలను ప్రస్తావించారు. చొరబాటుదారులు అక్కడి మిగతా 2లో..

## తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు వర్షాలు



హైదరాబాద్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి): : తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే మిగతా 2లో..

## దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణ

ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్



హైదరాబాద్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. "ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణే మా తొలి ప్రాధాన్యం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## శత్రువుకు చిక్కని 'తారాగిరి'.. నేవీలోకి మరో యుద్ధనౌక




న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 (ఆర్ఎన్ఎ): భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర మిగతా 2లో..

## బిజెపితో చేతులు కలిపిన రాఘవ్ చద్దా

పంజాబ్ సిఎం భగవంత్ మాన్ విమర్శలు



చండీఘడ్, ఏప్రిల్ 3 (ఆర్ఎన్ఎ): రాజ్యసభ ఎంపీ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత రాఘవ్ చద్దాపై ఆ పార్టీ విమర్శల బాణం ఎక్కుపెట్టింది. చద్దాకు వ్యతిరేకంగా ఆప్ నేతలు వరుసగా స్పందిస్తున్నారు. ఆయన బీజేపీతో చేతులు కలిపారని ఆరోపిస్తున్నారు. రాజ్యసభలో ఆప్ డిప్యూటీ లీడర్‌గా ఉన్న రాఘవ్ చద్దాను ఆ బాధ్యతల నుంచి ఆప్ తొలగించింది. ఈ నేపథ్యంలో రాఘవ్ చద్దాకు, ఆమ్ ఆద్మీ పార్టీకి మధ్య మాటలయుద్ధం ప్రారంభమైంది. ఒకరిపై ఒకరు పరస్పర విమర్శలు చేసుకుం టున్నారు. తనను పదవి నుంచి తొలగిం చగలరేమో కానీ, ఓడించలేరని రాఘవ్ చద్దా అన్నారు. అయితే, ఆయనపై ఆప్ ఎదురుదాడికి దిగింది. పంజాబ్ సీఎం భగవంత్ మన్ కూడా చద్దాపై విమర్శలు గుప్పించారు. బీజేపీతో రాఘవ్ చద్దా చేతులు కలిపారని, ఇది ఆమ్ ఆద్మీ పార్టీలో ఆందోళన కలిగించిందని భగవంత్ మన్ అన్నారు. రాజ్యసభలో లేవనెత్తాల్సిన అంశాలపై ఆప్ సూచించే విషయాల్ని చద్దా పాటించలేదన్నారు. రాజ్యసభలో ప్రజల సమస్యలపై ప్రశ్నించమంటే, చద్దా మాత్రం సమోసాలపై ప్రశ్నించారని ఎద్దేవా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తప్పకుండా ఏ పార్టీ అయినా చర్య తీసుకుంటుందన్నారు. మరో సీనియర్ ఆప్ లీడర్ సౌరభ్ భరద్వాజ్ కూడా రాఘవ్ చద్దాపై మండిపడ్డారు. చద్దాకు వీలైతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించాలని కోరారు. పంజాబ్, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై చద్దా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాఘవ్ కొన్నేళ్లుగా భయపడుతున్నారని, మోదీకి వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నారని విమర్శించారు.

## వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ

- ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా
- తనిఖీల్లో అక్రమ లావాదేవీలు, లంచాలు గుర్తింపు
- భారీగా నగదు, నగలు, అనేక డాక్యుమెంట్లు స్వాధీనం

వరంగల్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి): వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, డాక్యుమెంట్లు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల నుంచి స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్-1 జమాలపురం రామనరసింహారావు, రిజిస్ట్రార్-2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పరిశీలించారు. ఇద్దరు అధికారులు డాక్యుమెంట్ రైటర్లతో జరిపిన ఫోన్ పే పరిశీలించగా సుమారు రూ.42 లక్షలు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. వీరి వద్ద నుంచి 70 రిజిస్ట్రేషన్ కాని డాక్యుమెంట్లను పరిశీలించారు. అదే విధంగా ఇద్దరు ఇళ్ల నుంచి రూ.24.61 లక్షల నగదును, 819.500 గ్రాముల బంగారు ఆభరణాలను, మిగతా 2లో..

## మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

భారత్ దాడులు చేస్తే బుద్ది చెబుతామని హెచ్చరిక



ఇస్లామాబాద్, ఏప్రిల్ 3 (ఆర్ఎన్ఎ): పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం దాడి జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ తమపై బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే వారు తమపై దాడులకు ప్రణాళికలు రచిస్తూ. .రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమపై జరిగే దాడులను వేగవంతమైన, ప్రణాళికాబద్ధమైన ప్రతిస్పందనతో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

## బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అప్పుడు వారు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు

ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకుబడిని సంపాదించడానికి ప్రయత్నించారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే.. అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. "అస్సాంలో మాకు మరో ఐదేళ్ల సమయం ఇవ్వండి. రాష్ట్రానికి చొరబాటుదారుల నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకుంటాం. అస్సాంలో యూసీసీని అమలు చేస్తాం. దాంతో చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు" అని వెల్లడించారు.

## తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు వర్షాలు

అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్ల?ల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## శత్రువుకు చిక్కని 'తారాగిరి'.. నేవీలోకి మరో యుద్ధనౌక

పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

**ఐఎన్ఎస్ తారాగిరి విశేషాలివే..**

149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగుల (స్టెల్త్ ఫ్రిగేట్)తో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.

## మరోమారు నోరు పారేసుకున్న ఖవాజా

తిప్పికొడతామన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పాక్‌ను హెచ్చరించారు. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్‌లను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

### ఇద్దరు అక్కడికక్కడే మృతి

**కరీంనగర్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ -పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లై ఓవవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే.. ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది.

ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

## వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ

(మొదటి పేజీ తరువాయి)

2.600 కిలో గ్రాముల వెండి ఆభరణాలను, రూ.30 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదులు అందడంతో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సబ్ రిజిస్ట్రార్ల అక్రమ లావాదేవీలు, అనధికారిక వ్యక్తులతో వారు సాగిస్తున్న చీకటి ఒప్పందాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్ట్రార్లయిన జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. వీరిద్దరూ డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కేవలం ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలను మాత్రమే వీరిద్దరు ప్రాధాన్యత ఇచ్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తేలింది. కార్యాలయంలో పూర్తి కాని సుమారు 70 డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు వాట్సాప్ చాట్ ద్వారా బట్టబయల య్యాయి. గత ఏడాది కాలంలోనే డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ఈ ఇద్దరు అధికారులు సుమారు రూ. 42 లక్షలను లంచంగా తీసుకున్నట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది. కార్యాలయంలో సోదాల అనంతరం ఏసీబీ బృందాలు ఇద్దరి నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. వీరి ఇళ్లలో లక్షలాది రూపాయల నగదుతో పాటు భారీగా అక్రమ ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు కనుగొన్నారు. ఇక్కడ ఓ షాకింగ్ అంశం వెలుగులోకి వచ్చింది. ఓ అధికారి ఇంట్లో రిజిస్ట్రేషన్ చేయని 254 ప్రభుత్వ పత్రాలు లభించడం అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన పత్రాలు అధికారుల ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే కోణంలో ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు.

## మరో మూడు రోజులు పార్లమెంట్... 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం

### మహిళా రిజర్వేషన్ ,ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

**న్యూఢిల్లీ,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోం దన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలు న్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## కేరళంలో రేవంత్ అబద్దాల ప్రచారం

### ఆరు గ్యారెంటీలపై అబద్దాలతో మోసం ... కెసిఆర్ లాగే అబద్దాల ప్రచారం అందుకున్న రేవంత్

### తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా.... ఇది క్షమించరాని మహాపరాథం...ప్రజలను మోసం చేసే యత్నం

### సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకపోవడం మోసమైతే.. అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసం. తప్పుడు ప్రచారం, అబద్దాలు చెప్పడం ప్రజలను దగా చేయడమేని అన్నారు. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామన్నారు. జైలుకు పంపుతామని, రూ.లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకూ ఒక్క కేసులోనూ చర్యలు తీసుకోలేదు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి?, దర్యాప్తు ఎక్కడికి పోయింది?. ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దే.

## పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం

### పార్టీ నాకు అప్పగించిన బాధ్యత ఇదే... తమిళనాడు బిజెపి నేత అన్నామలై

**చెన్నై,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో తన పేరు లేకపోవడంపై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అన్నామలై స్పందించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడమే తన పాత్ర అని, అది తన బాధ్యత అని చెప్పారు. కన్నూరులో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో అన్నామలై పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతానికి తమిళనాడులో పోటీ చేసే పార్టీ అభ్యర్థుల



తరఫున ప్రచారం కొనసాగించడమే తనకు అప్పగించిన బాధ్యత అని చెప్పారు. ప్రస్తుతం పుదుచ్చేరి, కేరళలో ఈనెల 7వ తేదీ వరకూ ప్రచారం ఉంటుంది. 7వ తేదీ నుంచి 23 వరకూ తమిళనాడులో బీజేపీ, ఎన్డీయే అభ్యర్థులందరి తరఫున ప్రచారంలో పాల్గొంటాను. పార్టీ అప్పగించిన బాధ్యత ఇది. దానికి పూర్తి న్యాయం చేస్తాను' అని అన్నామలై చెప్పారు. కన్నూరులో బీజేపీ అభ్యర్థి సి.రఘునాథ్ తరఫున ఆయన ప్రస్తుతం ప్రచారం సాగిస్తున్నారు. ఎన్డీయే కూటమితో సంప్రదిం వెలువడతాయి.

## మంత్రి జూపల్లిని కలిసిన పర్యాటక ఎండి గౌతమి



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ గా ఇటీవల నియమితులైన వాణి ప్రసాద్, అలాగే పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. గౌతమి శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు.. వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

### దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

**మంచిర్యాల, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తు?న్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## మేడారంలో తీవ్ర విషాదం

### రాతి కట్టడం కూలి బాలుడికి గాయాలు

### ఆస్పత్రి తీసుకెళ్లగా కాలు తీసేసిన వైద్యులు

**ములుగు, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం.. ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసారిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ.. ఇలా కాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు.

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**నారాయణపేట, ఏప్రిల్ 3 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయలేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷–ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శు ద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధ్రాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా– ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా– ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా– ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీపై వేటు

## ఎప్‌స్టీన్ వ్యవహారంలో సరిగా వ్యవహరించలేదన్న ఆరోపణ

**వాషింగ్టన్,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబందించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలిపాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి.

మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు. యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ



తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను అమెరికా న్యాయవ్యవస్థ డోజ్ జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

# స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

**ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు... టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

# అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు



**విశాఖపట్నం,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# దొడ్డి కొమురయ్యకు కెసిఆర్ నివాళి

**హైదరాబాద్,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

**డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్... పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన**

**కువైట్ సిటీ, ఏప్రిల్ 3 (ఆర్ఎన్ఎ):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్–అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శు ద్ధి కర్మాగారాల్లో మీనా అల్–అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్–అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచ దేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్–అహ్మదీ రిఫైనరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

## మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు

**మచిలీపట్నం, ఏప్రిల్ 3 (ఆర్ఎన్ఎ):** మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. గురువారం మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటన నేపథ్యంలో పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావును బాడీ షేమింగ్ చేస్తూ అవమానించారు. అంతేకాకుండా పోలీసులను బెదిరించారు. పోలీసుల పట్ల మాజీ మంత్రి వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన పేర్ని నాని పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవ్వరినీ వదలమని, తమ ప్రభుత్వం వచ్చాక అంతు చూస్తామంటూ పోలీసులను ఉద్దేశించి పేర్ని నాని వ్యాఖ్యలు చేశారు.

# రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

**సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ... ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా ... ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?... వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా**

**న్యూఢిల్లీ,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ):** రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులుపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా



అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చద్దా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చద్దాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చద్దా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చద్దా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

# రోమాలు నిక్కబొడుచుకోవడం వెనుక మీకు తెలియని రహస్యాలు



అకస్మాత్తుగా మీరు అవాంఛనీయ సంఘటన విన్నారు లేదా భయానక చిత్రం చూస్తారు, అప్పుడు మీ శరీరంలో భిన్నమైన ప్రతిచర్య కలుగుతుంది. మీ శరీరంపై వెంట్రుకలు వెంటనే నిలబడుతాయి. మీరు చాలా ప్రశాంతంగా ఉన్నప్పుడు ఏమి జరుగుతుంది – మీ శరీరంపై వెంట్రుకల సాధారణంగా కంటికి కనబడని విధంగా ఉంటాయి. ఇలాంటి 2 వేర్వేరు సంఘటనలలో మన శరీరం ఒకే ప్రతిచర్యను ఎలా ఇస్తుంది? దీని వెనుక ప్రధాన కారణం ఫిజియాలజీ మరియు దానికి అనుసంధానించబడిన భావోద్వేగాలు.

నిలబడి ఉన్న జుట్టును గూస్బంప్స్ అని కూడా అంటారు. శరీరంలో చలి కారణంగా లేదా భావోద్వేగ ప్రతిస్పందనలో ఆకస్మిక మార్పు కారణంగా సంభవించే చాలా సాధారణ ప్రతిచర్య ఇది. వాస్తవానికి, కొన్ని కారణాల వల్ల మన చర్మంలో చిన్న మార్పుతో చర్మంలో వెంట్రుకలు బయటకి పెరిగినప్పుడు శరీరం లోని జుట్టు నిటారుగా నిలుస్తుంది, అప్పుడు ఈ దృగ్విషయాన్ని స్టాండింగ్ గూస్బంప్స్ లేదా హెయిర్ అంటారు. శరీరంలో జుట్టు ఎందుకు పుడుతుంది అని మనం ఇప్పుడు తెలుసుకుందాం.

**మానవులలో, ఆడ్రినలిన్ హార్మోన్ చల్లగా**

మానవులలో, ఆడ్రినలిన్ హార్మోన్ చల్లగా, భయపడి, భావోద్వేగంగా మరియు ఉద్రిక్త స్థితి లో ఉన్నప్పుడు విడుదల అవుతుంది. మానవులలో, ఆడ్రినలిన్ కన్నీళ్లను విడుదల చేస్తుంది, అరచేతి చెమట పట్టడం ప్రారంభమవుతుంది, హృదయ స్పందన వేగంగా మారుతుంది, చేతులు వణుకుతాయి, రక్తపోటు పెరుగుతుంది మరియు కడుపు కొద్దిగా వింతగా ఉంటుంది. ఒకరకమైన భావోద్వేగ పరిస్థితుల్లోనే కాదు, దెయ్యం హర్రర్ చిత్రం లేదా వీడియో చూస్తున్నప్పుడు కూడా, క్రీప్స్ నిలబడి లేదా గతంలో జరిగిన పాత సంఘటనలను గుర్తుంచుకుంటాయి.

**పులకరింతల లక్షణాలు ఏమిటి?** అధిక వేడి చాలా చల్లని సమయంలో శరీరం వేడెక్కుతుంది. చలి సమయంలో కండరాలు కదులుతాయి, ఉత్సాహం కారణంగా శరీరం వేడెక్కుతుంది. ఇది మానవులపై గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. ఎందుకంటే మానవులకు జంతువుల్లా జుట్టు ఉండదు.

**ఉద్వేగానికి లోనవుతారు** మనం అతిగా సున్నితంగా ఉన్నప్పుడు, శరీరం భిన్నంగా స్పందిస్తుంది. చర్మం యొక్క దిగువ భాగంలో కండరాలలో విద్యుత్ కార్యకలాపాలు మరియు శ్వాస ఆడకపోవడం రెండు సాధారణ లక్షణాలు. ఈ రెండు లక్షణాల వల్ల ఉత్సాహం కలుగుతుంది. శరీర చెమటలు లేదా హృదయ స్పందన రేటు పెరుగుతుంది. విపరీతమైన భావోద్వేగాలు మరియు సంబంధిత ప్రతిచర్యలలో మీ ఆలోచన, వినికిడి, చూడటం, వాసన, రుచి లేదా స్పర్శ ఉండవచ్చు. మీరు ఏదైనా వ్యక్తిని ఎక్కువ ఆనందం లేదా విసుగుతో తాకితే ఉత్సాహం వస్తుంది. కొన్నిసార్లు ఇది అదే విధంగా జరుగుతుంది. కొన్ని అధ్యయనాలు ఇద్దరు కళాకారులు సినిమాలో చాలా ఎమోషనల్ సంభాషణ చేస్తున్నప్పుడు, మనం విన్న దాని కంటే థ్రిల్ ఎక్కువ అని కనుగొన్నారు. కొన్నిసార్లు మానసికంగా కలతపెట్టే పాటలు దీన్ని చేస్తాయి.

**ఉత్సాహం ఏదైనా వ్యాధికి లక్షణమా?**

చాలా సందర్భాలలో, ఉత్సాహం కేవలం తాత్కాలిక విసుగు. అయితే, చాలా అరుదుగా ఇది తీవ్రమైన అనారోగ్యం లేదా తీవ్రమైన ఆరోగ్య సమస్య యొక్క లక్షణం కావచ్చు. ఉదాహరణకు ఉత్సాహం ఈ క్రింది రోగం యొక్క లక్షణం కావచ్చు.... కెరాటోసిస్ పైలోరిస్ యొక్క లక్షణం కావచ్చు. చర్మంపై థ్రిల్ ను ఎక్కువసేపు ఉంచడం ఇది. అటానమిక్ డైస్రెఫ్లెక్సియా: వెన్నుపాము గాయం నాడీ వ్యవస్థ అధిక ప్రాసెసింగ్. తాత్కాలిక లోబ్ మూర్ఛ: దీర్ఘకాలిక నిర్భందించటం రుగ్మత. జలుబు: జ్వరం వంటి జలుబు.

**ఇతర జీవులు**

ఈ చలనం మానవులను మాత్రమే కాకుండా ఇతర జీవులను కూడా ప్రభావితం చేస్తుందని పరిశోధకులు అంటున్నారు. వీటికి ఉదాహరణలు ముళ్లపందులు మరియు సముద్ర క్షీరదాలు.

**పిల్లులు** మీరు దానిని బాగా చూసుకుంటే, పిల్లులు పోరాడతాయి మరియు భయపెడతాయి, మరియు వారి జుట్టు మనలాగే నిక్కబొడుచుకుంటాయిది. ఇదే రకమైన అనుభూతి.

**కూల్**

అధిక జుట్టు ఉన్న జంతువులన్నీ చల్లగా ఉన్నప్పుడు జుట్టును నిక్కబొడుచుకుంటాయి. వారు అలా అనుకున్నా, దానిని నిరోధించలేము. ఇది తీవ్రమైన చలి నుండి వారిని కాపాడుతుంది.

**ప్రాణాలను రక్షించే హెచ్చరిక**

బెదిరింపు శత్రువుల రాకను కూడా సూచిస్తుంది. ఇది వారి ప్రాణాలను రక్షించే హెచ్చరిక అనుభూతి. చింపాంజీ, ఎలుక మరియు మరికొన్ని కోతుల వద్దకు శత్రువు రాకముందే ఈ భావన వస్తుంది.

# వింటర్‌లో శరీరం వెచ్చగా ఉంచి, ఆరోగ్యంగా ఉండటానికి అల్లం వాడండి





సాధారణంగా, రోజు ప్రారంభించేటప్పుడు మీరు చురుకుగా మరియు ఉత్సాహంగా ఉంటేనే ఆ రోజు ఆహ్లాదంగా ఉంటుంది. రోజంత చురుకుగా ఉండటానికి శరీరానికి తగినంత శక్తి అవసరం. మరి అలాంటి శక్తి మన శరీరానికి ఎక్కడ నుండి వస్తుంది. ఆ శక్తిని పొందడానికి ఏమి చేయాలి? శరీరానికి శక్తిని పొందాలంటే ఉదయం అల్పాహారం ఎంతో సహాయపడుతుంది. మరి రోజంతా ఎనర్జిజిటిక్ గా ఉంచి అల్పాహారంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలని మనం తెలుసుకుందాం. రాత్రి భోజనం తర్వాత ఉదయం అల్పాహారానికి మధ్య సమయం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఉదయం అల్పాహారాన్ని మిస్ చేయకూడదని డాక్టర్లు సూచిస్తున్నారు. అంతే కాదు నిత్యం మనం తీసుకునే అల్పాహారం చాలా ఆరోగ్యకరమైనదై ఉండాలని సూచిస్తున్నారు. సాధారణంగా, శీతాకాలంలో ఆకలి ఎక్కువగా ఉంటుంది. అందువల్లనే మనం ఇతర సమయాల్లో కంటే శీతాకాలంలో ఎక్కువగా తింటాము.

కారణం, మనం తినే ఆహారం శరీరానికి శక్తినివ్వడానికి సహాయపడుతుంది. శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి సహాయపడుతుంది. అందుకే మనకు అంత ఆకలిగా ఉంటుంది. అందువల్ల, మన శరీరానికి అవసరమైన వెచ్చదనాన్ని ఇవ్వడానికి తగిన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. ఉదాహరణకు, మనం నిత్యం వండే ఆహారాల్లో ఎక్కువ అల్లం జోడించడం మంచిది. ఉదాహరణకు, శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి ఇది సహాయపడుతుంది. ఆ విధంగా, అల్పాహారం ఆహారాలలో అల్లంను ఎలా చేర్చాలో మనం ఇప్పుడు చూద్దాం...అల్లం టీ ఉదయం నిద్రలేవగానే అందరూ కాఫీ, టీ తాగుతూ ఉంటారు. అటువంటి టీలో అల్లం కొద్దిగా వేసి కాచి, తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. అదనంగా, అల్లం టీ తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి మరియు కడుపులో ఏవైనా సమస్యలున్నా తొలగిపోతాయి. అదనంగా, ఇది గర్భధారణ సమయంలో మహిళల్లో సంభవించే వికారం మరియు మలబద్ధకం సమస్యలకు మందు. మిల్క్ టీ తప్ప, అల్లం టీ తాగడం లేదా అల్లంను నీటిలో ఉడకబెట్టడం మంచిది.

**అల్లం సిరప్**

మాపుల్ సిరప్‌కు బదులుగా శీతాకాలంలో అల్లం సిరప్ ఉపయోగించిన పాన్‌కేక్‌లు తినడం మంచిది. ఈ అల్లం సిరప్‌ను పానీయాలు, వోట్స్ , కేక్‌లు వంటి ఆహారాలకు కూడా చేర్చవచ్చు. ఈ అల్లం సిరప్ దుకాణాల్లో కొనడానికి లేదు. ఇది ఇంట్లోనే తయారుచేసుకోవాలి. వేడినీటిలో అల్లం వేసి 30 నిముషాలు ఉడకబెట్టి ఆపై వడగట్టుకోవాలి.

**అల్లం స్మూతీ**

మీరు అల్పాహారంలో అల్లం స్మూతీని కూడా చేర్చవచ్చు. మీరు కూడా కొన్ని పండ్లతో అల్లం కలపవచ్చు, తాగవచ్చు. దీనివల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరంలో జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, నొప్పిని తగ్గిస్తుంది, రుతు తిమ్మిరి, వివిధ ఆరోగ్య సమస్యల నివారణకు సహాయపడుతుంది.

**అల్లం జామ్ మరియు బ్రెడ్**

అల్లం జామ్ లేదా అల్లం మిక్స్ జామ్ ఏమైనా శరీరానికి చాలా మంచిది. బ్రెడ్ మరియు అల్లం జామ్‌తో కలిపి తినవచ్చు. రుచి మరియు ఆరోగ్యంలో ఇది ఉత్తమమైనది.

**అల్లం కాఫీ**

అల్లం టీ సుపరిచితమైనది. అల్లం కాఫీ అంటే ఏమిటి? మీరు టీ లాగా అల్లంతో కాఫీ తాగవచ్చు. టాక్సిన్స్ తో పోరాడటానికి సహాయపడుతుంది మరియు రుచికరమైనది. మీరు కాఫీకి అల్లం జోడిస్తే, అది కొంచెం కారంగా మరియు రుచిగా ఉంటుంది. సాధారణ కాఫీతో బోరుకొట్టినట్లైతే మీరు, ఈ అల్లం కాఫీని ప్రయత్నించండి. అంతేకాక, కాఫీలోని యాంటీ ఆక్సిడెంట్ రోజంతా మిమ్మల్ని శక్తివంతం చేస్తుంది.

## ఫ్యూచర్ సిటీలో పనులు పరిశీలించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (ఆర్‌ఎన్‌ఎ):** కేరళలో ఎన్నికల ప్రచారం ముగించుకుని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ఫ్యూచర్ సిటీపై దృష్టి సారించారు. గరువారం అధికారులతో కలసి ఆయన ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్‌సిడిఎ కార్యాలయం, స్కిల్స్ యూనివర్సిటీ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సిఎం వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. కె. రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## వెలుగుమట్ల కేసులో పోలీసుల దూకుడు

### పేదల నుంచి డబ్బు వసూళ్లు చేసిన ఏడుగురి అరెస్ట్

**ఖమ్మం,ఏప్రిల్3(ఆర్‌ఎన్‌ఎ):** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల పేరుతో పేదలను దోచుకున్నారంటూ ఏడుగురిని ఖమ్మం పోలీసులు అరెస్టు చేశారు. భూములు ఇప్పిస్తామంటూ నిరుపేదలను లక్షల్లో మోసం చేశారంటూ బల్లి శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారిని అరెస్టు చేశారు. నిరుపేదల నుంచి ఆ దళారీలు దోచుకున్న డబ్బును రికవరీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నగదు వసూళ్లకు పాల్పడిన వారంతా ఆ సొమ్ముతో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వాహనాలు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేకునేందుకు చట్టపరమైన చర్యలను అధికారులు చేపట్టారు. భూదాన్ భూములు ఇప్పిస్తామంటూ మొత్తం 1,549 మంది నిరుపేదలను దళారీలు మోసగించినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆ నగదు రికవరీ చేసి బాధితులకు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా, ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. రాత్రికి రాత్రే భారీ వాహనాలతో వందల ఇళ్లను కూలగొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ మేరకు అక్కడ పలుమార్లు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, భూదాన్ భూములను పలువురు ఆక్రమించారని స్థానిక మంత్రులు ఆరోపించారు. నిజమైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు చెప్పిన విధంగానే పలువురు లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను అందించారు. అయితే, భూదాన్ భూములను ఇప్పిస్తామని చెప్పి గతంలో పేదల నుంచి నిందితులు లక్షల వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

### పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు

**సంగారెడ్డి,ఏప్రిల్3(ఆర్‌ఎన్‌ఎ):** కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దోమతెర కప్పుకుని ఎమ్మెల్యే నిరసన

**హైదరాబాద్,ఏప్రిల్3(ఆర్‌ఎన్‌ఎ):** నగరంలో దోమల సమస్యను ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా రంగంలోకి దిగారు. దోమల బాధకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు. అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డుకున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతిలో రైతులో సిఎం చంద్రబాబు భేటీ

### అన్‌స్టాపబుల్ అమరావతి అంటూ ప్రకటన... జగన్ మావిగన్ వ్యాఖ్యలపై మండిపాటు... శిలాఫలకం వద్ద సాష్టాంగ ప్రణామం

**అమరావతి,ఏప్రిల్3(ఆర్‌ఎన్‌ఎ):** అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్ధండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్ధండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..



అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

## అమరావతి బిల్లు ఆమోదంలో రాష్ట్రంలో సంబరాలు

### ఇళ్లముందు దీపాలు వెలగించిన మహిళలు.... పలుచోట్ల కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న నేతలు

**అమరావతి,ఏప్రిల్3(ఆర్‌ఎన్‌ఎ):** మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఇళ్ల ముందు దీపాలు వెలిగించారు. రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన సందర్భంగా ఇళ్ల ముందు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు ఇవ్వాలని ఎక్స్ వేదికగా లోకేశ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని, ఆ ఫొటోను హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని అన్నారు. ఇకపోతే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిందన్న వార్త తెలియగానే ఆంధ్రప్రదేశ్ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అమరావతి రాజధాని గ్రామాల్లో రైతులు, మహిళలు రోడ్ల పైకి వచ్చి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. బాణసంచా కాలుస్తూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. బాపట్ల జిల్లా వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు



చేసుకున్నారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు నక్కా ఆనంద బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖపట్నంలోని గోపాలపట్నంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, కేక్ కట్ చేసి జాతీయ జెండా చేతపట్టి కూటమి నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 'నేటితో అమరావతికి పట్టిన గ్రహణం వీడిపోయింది. అమరావతికి పార్లమెంటు సాక్షిగా చట్టబద్ధత వచ్చింది. అందరి సహకారంతో అమరావతి అద్భుత రాజధాని కాబోతుంది' అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, టీడీపీ నేతలు, కార్యకర్తలు.. జగదాంబ జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ.. 'ఉభయ సభల్లో బిల్లు పాస్ కావడమే కాకుండా, రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదలయ్యాక అమరావతి ఉనికిని ఎవరూ ప్రశ్నించలేరు. రాజ్యాంగం, చట్టం పట్ల అవగాహన లేని వాళ్లు మెంటల్ కృష్ణలా మాట్లాడుతున్నారు. ఆనాడు శాసనమండలిలో బిల్లును సెలక్ట్ కమిటీకి పంపిన శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ తీసుకున్న నిర్ణయమే నేటి ఆనందానికి మూలం' అని అన్నారు. ప్రపంచం గర్వించే విధంగా అమరావతి రూపు దిద్దుకోబోతోంది.. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ ఆనాడు ఢిల్లీ వేదికగా తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఎలా చాటారో, నేడు చంద్రబాబు అమరావతి ద్వారా ఆంధ్రుల భవిష్యత్తు తరాలకు గర్వకారణంగా నిలిచారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడింది. అమరావతి కోసం పోరాడిన మహిళా రైతులకు, భూమిలిచ్చిన రైతులకు దేవుడు ఈ రూపంలో న్యాయం చేశారు. సీఎం చంద్రబాబు కల నెరవేరిందని అన్నారు.

## హెచ్పి పెట్రోల్ బంకులో సేవలు అభినందనీయం

**కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ దిద్దిగోపాల్ నారాయణ**
**కేంద్ర ప్రభుత్వ సహకారంతో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్**
**వినియోగదారులు ఎవరు కూడా అధైర్య పడద్దని భరోసా**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపిన మల్దే శ్రీశైలం**




**షాద్ నగర్ ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పెట్రోల్ బంకుల్లో చెముకు నిలువలైన పెట్రోల్, డీజిల్ తగినంతగా ఉన్నాయని, వినియోగదారులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ దిద్ది గోపాల్ నారాయణ సూచించారు. శుక్రవారం ఈ మెరకు కంది మండల కేంద్రంలో ఉన్న రహదారిపై హెచ్పి పెట్రోల్ బంకును ఆయన సందర్శించారు. అలాగే ప్రజల అభిప్రాయాన్ని అడిగి తగిన సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ పి పెట్రోల్ బంకులో తగినన్ని మౌలిక వసతులు ఉన్నాయని, పెట్రోల్ బంక్ లో మరుగుదొడ్లు, తాగునీటి వసతి తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెచ్పి బంకులోకి వచ్చిన కస్టమర్లను పలు సందేహాలు అడిగి నివృత్తి చేశారు. అదేవిధంగా పెట్రోల్ బంక్ లో రీడింగ్ పాయింట్లు పరిశీలించి ఎలాంటి మోసాలు జరగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని వారికి గుర్తు చేశారు. ఈ సందర్భంగా బంక్ నిర్వాహకులను వారి పనితీరును దిద్దిగోపాల్ నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కమిషన్ యాక్టివిస్ట్, క్యాట్కో జిల్లా అధ్యక్షులు మల్దే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత గల లబ్ధిదారులకు అందించాలి

**రాష్ట్ర ఆబ్కారీ - మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,**



**మంచిర్యాల, ఏప్రిల్ 3, నేటి మనదేశమ్ :**మంచిర్యాల పట్టణంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఆబ్కారీ – మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, టి.పి.సి.సి. ప్రతినిధి మహేష్ కుమార్ లను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి జిల్లాలోని మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఎం.ఎన్.ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్న బియ్యం, పింఛన్లు, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి పథకం, ఇందిరమ్మ ఇండ్లు ఇతర అనేక పథకాలను అమలు చేస్తుందని, ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ శ్రేణులు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామసభలు, వార్డు సభలలో ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించాలని తెలిపారు. ఆయా సభలలో స్థానిక సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మమేకమై క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా అలై కటుకం రాజేంద్రప్రసాద్



**కోరుట్ల,ఏప్రిల్ 03(నేటి మన దేశమ్ ప్రతినిధి):** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్, జైపూర్ రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన సందర్భంగా 2026–2027 అలయనిస్టిక్ సంవత్సరమునకు గాను ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా కోరుట్ల కు చెందిన సామాజిక సేవకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది అలై కటుకం రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎన్నికల అధికారి మరియు ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అలై. అవినాష్ చంద్ర ఒరి జీ ప్రకటించారు. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలాజీ శాస్త్రి మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అలై .కటుకం రాజేంద్రప్రసాద్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అలై. కటుకం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ అలై బి. తిరుపతి రాజు ,అంతర్జాతీయ అధ్యక్షులు బాలాజీ శాస్త్రి లకు కృతజ్ఞతలు తెలుపుతూ అలయన్స్ లీడర్స్ కు ,సభ్యులకు అందుబాటులో ఉంటూ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మరింత సేవ కార్యక్రమాలు నిర్వహింప జేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. అలై కటుకం రాజేంద్రప్రసాద్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా న్యాయవాదులు డి.వేణు కుమార్,అవధూత రజనీకాంత్,గోనె రాజేష్ ఖన్నా, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు కటకం సురేందర్,బండ్ల గజానందశీ,పాత రవీందర్,కటుకం జగదీష్,అడ్లగట్ల సత్యనారాయణ,చాట్ల మహేష్, పేడిమల్ల రాజు,గోనె శ్రీహరి, కైరంకొండ రాజ గంగాధర్ తదితరులు అభినందించారు

## ఫిట్నెస్ లేని సాని డంపర్లను నిలిపివేసిన డిప్యూటీ డైరెక్టర్.. దిలీప్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 3: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుసింగరేణి ఏరియా పీకే ఓసి సెక్షన్–2 లో పనిచేస్తున్న విపిఆర్ దుర్గ (డీఐఎంపీఎల్) ఓబీ కంపెనీలో జరిగిన ప్రమాద సంఘటన నేపథ్యంలో డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ దిలీప్ కుమార్ రక్షణ తనిఖీ చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలలో లో గుర్తించిన ఫిట్నెస్ సర్టిఫికేట్ మరియు అవసరమైన అనుమతులు లేని సుమారు వందకి పైగా సానీ డంపర్లను నిలిపివేశారు.గురువారం (రెండో తేదీ ) సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తర్వాత మొత్తం వాహనాల్లో కేవలం ముప్పై ఐదు భారీ డంపర్ లకే ఫిట్నెస్ అనుమతులు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన ఫిట్నెస్ లేని వాహనాల పనులను పూర్తిగా పార్కింగ్ యార్డ్కే పరిమితం అయ్యేలా నిలిపివేశారు.ఈ ప్రమాద సంఘటన ఒక ఓబి వర్కర్ చనిపోయిన నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు, ప్రమాద సంఘటనలు పునారవృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అనుక్షణం కార్మికులను సూపర్వైజర్లను అప్రమత్తం చేయాలని , వ్యక్తిగత రక్షణ పరికరాల ధరింపు, పని స్థలాలలో రక్షణ చర్యలు,హాల్ రోడ్స్, లైటింగ్, వాటర్ స్ప్రేయింగ్ తదితర అంశాలలో ప్రమాదాలు నివారణకు చేపట్టవలసిన రక్షణ చర్యలకు సంబంధించి తగు సూచనలతో కూడిన ఆదేశాలు ఓబి యాజమాన్యానికి జారీ చేసినట్లు తెలిసింది, అలాగే పర్యవేక్షణకు సంబంధించి సింగరేణి యాజమాన్యానికి కూడా తగు ఆదేశాలు అనగా కోల్ మైన్స్ రెగ్యులేషన్ (సిఎంఆర్ 2017) నిబంధనల ప్రకారం రక్షణ సూత్రాలు పాటించాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (యస్ యం పి) స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (యస్ ఓ పి) ప్రకారం గనిలో పనిలో గ్యారేజీలో అట్టి ఆదేశాలు అమలు చేయాలని లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమీర్ధ పంచాయితీ గ్రామసభ

**తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం**
**ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలు కాదు ప్రజల జీవితాలు**
**99 రోజుల కార్యచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు ఒక దీక్ష**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 3: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండల పరిధిలోని అమెర్ధ గ్రామపంచాయతీఈరోజు జరిగిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమెర్ధ గ్రామ సభలో అమెర్ధ సర్పంచ్ కొరసా కృష్ణ ప్రసంగిస్తూ.. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడు నెలలు పూర్తయింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ.. గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ.. సంక్షేమం అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. మేం పాలకులం కాదు సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు సామాజిక బాధ్యత పంచాయితీ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికల్లో పంచాయితీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో, వరుస విజయాలతో ప్రజాపాలనకు ప్రజలు ఆమోదం మద్దతు ప్రకటించారు. ప్రజలు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు ప్రజల జీవితాలు. స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం ఈ ఉద్దేశంతోనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం మార్చి 6 నుండి 99 రోజులపాటు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది. వెంగంగా ఫైళ్ల క్లియరెన్స్., ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి సూచించింది. ఉచిత బస్సు సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి.తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ఆర్థికంగానే కాక, అన్ని రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి వ్యవసాయ, రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి అన్నదే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఈ 99 రోజుల కార్యచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటే దేశానికి ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలని అందరి సహకారాన్ని కోరుకుంటు అదే విధంగా అమెర్ధ గ్రామాన్ని, గ్రామపంచాయతీ ని కూడా అభివృద్ధి పదంలో ముందుకు సాగిస్తూ.. ఆదర్శ గ్రామ పంచాయితీగా ప్రతి ఒక్కరిని కోరుకుంటూ అమెర్ధ సర్పంచ్ అయినటువంటి కొరసా కృష్ణ ఈ యొక్క ప్రసంగాన్ని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయితీ సిబ్బంది అమెర్ధ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది, స్థానిక గ్రామస్థాయి ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ మరియు గ్రామస్తులు, గ్రామపెద్దలు, పాల్గొనడం జరిగింది.

## ఇస్కాన్ దేవాలయంలో భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** శుక్రవారం రోజు పట్టణంలోని ఇస్కాన్ దేవాలయములో భూమి పూజ కార్యక్రమంలో సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మనం భారతదేశంలో హిందువులుగా జన్మించడం ఎంతో అదృష్టకరమని తెలిపారు.ప్రపంచంలోని అనేక దేశాలు యుద్ధాలు,అశాంతితో బాధపడుతున్నప్పటికీ, భారతదేశం సురక్షితంగా ఉందని పేర్కొన్నారు.ఆదిలాబాద్లో ప్రభూవానంద ప్రభుజీ నాయకత్వంలో ఇస్కాన్ సంస్థ ఆధ్యాత్మికతను విస్తృతంగా ప్రచారం చేస్తోందని ఆయన అభినందించారు.ప్రభుజీ తన ఉపన్యాసాల ద్వారా ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ, భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు.సామాజిక మాధ్యమాల ద్వారా కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తున్నారని అన్నారు.అనంతరం ఆదిలాబాద్లో నిర్మించబడనున్న ఇస్కాన్ దేవాలయానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## అచంచలమైన భక్తి, అపారమైన భగవాన్ శ్రీ హనుమాన్

**తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట్ మాజీ జడ్పిటిసి**



**షాద్ నగర్ ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి ):** అచంచలమైన భక్తి, అపారమైన భగవాన్ శ్రీ హనుమాన్ అని తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పిటిసి అభిప్రాయపడ్డారు హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం షాద్నగర్ పట్టణంలోని 15వ వార్డు ఆంజనేయస్వామి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు విశాల దంపతులు. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హనుమంతుడిలా ధైర్యసాహసాలతో, నిస్వార్థ సేవాభావంతో, అపార సహనంతో జీవించాలని, మనిషిలోని భయాలను జయించి, సత్యం, ధర్మమార్గంలో ముందుకు సాగేందుకు హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భర్త సాదిక్, సీనియర్ నాయకులు జమృద్ ఖాన్, స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించారు



**కామారెడ్డి,ఏప్రిల్ 03.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామాహారెడ్డి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, “దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.”అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్న, సునీత, పవన్ మరియు జిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్గా సముద్రాల లక్ష్మణ్



**కరీంనగర్, ఏప్రిల్ 03: నేటి మన దేశమ్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033) కరీంనగర్ జిల్లా కన్వీనర్గా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల లక్ష్మణ్ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జెబి రావు వెల్లడించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.ఉన్నత విద్యను అభ్యసించిన లక్ష్మణ్, అంబేద్కర్ భావజాలాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయడంలో ముందంజలో ఉన్నారని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ బాధ్యతలను ఆయనకు అప్పగించినట్లు పేర్కొన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి దేశ పరిపాలన కొనసాగుతోందని, సమాజంలో ఎక్కడా అసమానతలు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం సంఘ ప్రతినిధుల ముఖ్య బాధ్యతగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు కనకం రాములు లక్ష్మణ్కు అభినందనలు తెలిపారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల నూతన గృహప్రవేశం

## బట్టలు అందజేసిన సర్పంచ్ ఐరేని నరసయ్య మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి,ఏప్రిల్ 03.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** దోమకొండ మండల కేంద్రంలో శుక్రవారం నూతన గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ లబ్ధిదారులు అచ్చే స్వప్న సంతోష్ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయగా వారి దంపతులకు గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య మరియు మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ వారికి బట్టలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, నాయకులు రమేష్, మర్రి శేఖర్, జనార్ధన్, బత్తినీ సునీత, సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు

## హీట్ పెంచేస్తున్న నభా.. శారీలోనూ ఇంత గ్లామరా?



టాలీవుడ్ ఇస్మార్ట్ బ్యూటీ నభ నటేష్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫోటోలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగా గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే నభా, ఈసారి బ్లాక్ శారీలో చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. "ఇన్ మై శారీ ఎరా" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ చూస్తుంటే, తన స్టైల్ స్టేట్‌మెంట్‌ను మార్చుకోవాలని ఆమె గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు అర్థమవుతోంది. డార్క్ కలర్ నెట్టెడ్ శారీలో నభా ఇస్తున్న స్టిల్స్ ఆమెలోని కొత్త యాంగిల్‌ను బయటపెట్టాయి. సినిమా ఇండస్ట్రీలో ఒక నటి తన ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం చాలా ముఖ్యం. నభా నటేష్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఈ ఫోటోషూట్ చూస్తుంటే ఆమె కేవలం గ్లామర్ షోకే పరిమితం కాకుండా, విభిన్నమైన పాత్రలకు కూడా తాను సరిపోతానని మేకర్స్‌కు సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అసలు విషయానికి వస్తే, నభా నటేష్ ఇప్పుడు తన కెరీర్‌ను చాలా పకడ్బందీగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఒక ప్రమాదం కారణంగా కొంతకాలం సినిమాలకు దూరమైన ఆమె, ఇప్పుడు మళ్ళీ తన ఫామ్‌ను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా, కంటెంట్ ఉన్న చిత్రాలపై ఆమె దృష్టి పెడుతున్నారు. తన ఇమేజ్‌కు సరిపోయేలా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ బాక్సాఫీస్ దగ్గర మళ్ళీ సత్తా చాటాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో కొన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో ముఖ్యంగా నిఖిల్ హీరోగా రాబోతున్న 'స్వయంభూ' సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది ఒక పీరియడ్ డ్రామా కావడంతో నభా పాత్ర చాలా కీలకంగా ఉండబోతోందని సమాచారం. ఇవే కాకుండా 'నాగబంధం' అనే మరో విభిన్నమైన కథాంశంతో వస్తున్న సినిమాలో కూడా ఆమె నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు నభా కెరీర్‌కు చాలా ముఖ్యమైనవి. మరి ఆ సినిమాలు ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాయో చూడాలి.

## బిగ్ డే -- కంటెంట్లతో ఆకట్టుకునే ప్రయత్నం





టాలీవుడ్ మరో మంచి ఫ్రైడే కోసం ఎదురు చూస్తున్న టైంలో కంటెంట్ నమ్ముకున్న రెండు సినిమాలు ఇవాళ థియేటర్లలో అడుగు పెట్టాయి. ఆ నమ్మకంతోనే ముందు రోజు సాయంత్రం నుంచే ప్రీమియర్లు స్టార్ట్ చేశాయి. ప్రాథమికంగా వచ్చిన ఓవర్సీస్, తెలుగు రాష్ట్రాల రిపోర్ట్స్ చూస్తుంటే రెండు నిరాశపరచలేదనే కనిపిస్తోంది. ఆడియన్స్ ఇచ్చే తీర్పు ఎలా ఉండబోతోందో మధ్యానానికి క్లారిటీ వస్తుంది. స్పెషల్ షోలు దాదాపు అన్ని చోట్ల హౌస్ ఫుల్స్ కావడం విశేషం. ముందు బైకర్ విషయానికి వస్తే జనవరిలో నారి నారి నడుమ మురారితో హిట్టు కొట్టిన శర్వానంద్ ఈసారి ఎవరూ ఊహించని మేకోవర్ తో వచ్చాడు. బైక్ రేసింగ్ కాన్సెప్ట్ కావడంతో ఒంటిని కష్టపెట్టుకుని, బరువు తగ్గి చాలా డెడికేషన్ ఇచ్చాడు. ట్రైలర్ లోనే అవి బయటపడ్డాయి. రాజశేఖర్ మొదటిసారి హీరో తండ్రి పాత్రకు ఎస్ చెప్పడం అంచనాల పరంగా ప్లస్ అయ్యింది. రేసింగ్ కాన్సెప్ట్ తో పాటు ఫాదర్ సన్ ఎమోషన్ మెయిన్ హైలైట్స్ లో ఒకటిగా చెబుతున్నారు. నీహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించిన రాకాసకు ప్రమోషన్లు పెద్ద ప్లస్ అయ్యాయి. రామ్ చరణ్ తో చేసిన పదకొండు నిమిషాల ఇంటర్వ్యూ బజ్ పెరగడానికి ఉపయోగపడింది. సంగీత్ శోభన్ టైమింగ్ మీద ఆడియన్స్ లో అంచనాలు ఉండటం, లేడీ డైరెక్టర్ మానస శర్మ ప్రమోట్ చేసుకున్న విధానం జనంలో సాఫ్ట్ కార్నర్ వచ్చేలా చేశాయి. విఎఫ్ఎక్స్, ట్విస్టులు, ఆర్టిస్టుల టైమింగ్ మీద ఫీడ్ బ్యాక్ అయితే పాజిటివ్ గా ఉంది. సోషల్ మీడియా సపోర్ట్ బానే ఉంది. ఇవాళ కనక రెండు సినిమాలు పాస్ అయితే బాక్సాఫీస్ కు మంచి ఊపు వస్తుంది. మార్చిలో దురంధర్ ది రివెంజ్ ఒక్కటే వసూళ్లు తేగా ఉస్తాద్ భగత్ సింగ్ నిరాశపరిచింది. సరైన ఫీడింగ్ లేక వేసవి వృధా అయిపోతోందని కలవపడుతున్న ట్రేడ్ వర్గాలకు రాకాస, బైకర్ సక్సెస్ కావడం చాలా అవసరం. సముతిరఖని తమిళ డబ్బింగ్ కార్మేని సెల్వం కూడా ఈ రోజే ఆడియన్స్ ముందుకు వచ్చింది కానీ టైటిల్, వీక్ ప్రమోషన్ల వల్ల జనాలను చేరలేకపోతోంది.




## లేడీ డైరెక్టర్ ట్రెండ్ సెట్ చేస్తుందా?



సినీ రంగంలో మహిళలు నటనలోకి పెద్ద సంఖ్యలోనే వస్తారు కానీ.. టెక్నికల్ సైడ్ వెళ్లే వాళ్లు తక్కువ. అందులోనూ దర్శకత్వం వైపు అడుగులు వేసే వాళ్లు మరీ తక్కువ. ఇన్నేళ్ల తెలుగు సినీ చరిత్రలో కాస్త పేరున్న లేడీ డైరెక్టర్ల లిస్టు తీస్తే అది డబుల్ డిజిట్‌కు కూడా వెళ్లదు. ఈ తరంలో చెప్పుకోదగ్గ మహిళా దర్శకురాలు అంటే నందిని రెడ్డి మాత్రమే. ఆమెలా ట్రెండీగా సినిమాలు తీస్తూ పేరు సంపాదించిన మహిళా దర్శకులు మరొకరు కనిపించరు. ఐతే ఇప్పుడు నందిని తరహాలో పురుష దర్శకులకు దీటుగా ట్రెండీ సినిమా తీయగల సత్తా ఉన్న దర్శకురాలిగా మానస శర్మ అనే కొత్తమ్మాయి ఆశలు రేకెత్తిస్తోంది. నిహారిక కొణిదెల ప్రొడక్షన్లో ఒక షార్ట్ ఫిలిం చేసి మెప్పించిన ఈ అమ్మాయి.. ఈ శుక్రవారం విడుదల కానున్న 'రాకాస'తో ఫీచర్ ఫిలిం దర్శకురాలిగా పరిచయం అవుతోంది. ఈ సినిమా ప్రోమోలు చాలా ఆసక్తికరంగా అనిపించాయి. ఇది ప్రేక్షకులను వినోదంలో ముంచెత్తే సినిమా అవుతుందనే అంచనాలున్నాయి. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో ఎంటర్టైన్మెంట్‌కు కేరాఫ్ అడ్రస్ అయిపోయాడు సంగీత్ శోభన్. మంచి కామెడీ టైమింగ్‌కు ఉన్న అతడితో హార్రర్ టచ్ ఉన్న ఫాంటసీ సినిమా చేయాలనుకోవడంతోనే మానస సగం విజయం సాధించింది. ప్రోమోల్లో కథాంశం, విజువల్స్, ఫన్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. మానస నరేషన్ చాలా ట్రెండీగా అనిపించింది టీజర్, ట్రైలర్లలో. ఆమెను నమ్మి నిహారిక పెద్ద బడ్జెట్టే పెట్టినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ కూడా బాగున్నాయి. కావాల్సిందల్లా మంచి టాకే. ఈ రోజు రాత్రి ప్రిమియర్స్ నుంచి టాక్ వచ్చిందంటే 'రాకాస' మంచి విజయం సాధించబోతున్నట్లే. అదే జరిగితే తెలుగు సినిమాకు చాన్నాళ్ల తర్వాత ఓ ట్రెండీ లేడీ డైరెక్టర్ దొరికినట్లే. మానస లుక్స్.. 'ఓయ్' సినిమాలో షామిలిని తలపించేలా ఉండడంతో ఆమె ఆల్రెడీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇక కంటెంట్‌తోనూ మెప్పించిందంటే తన పేరు మార్మోగడం ఖాయం.

## అట్లీ రిస్క్ తీసుకోలేకపోతున్నారా?




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వస్తుందంటే సోషల్ మీడియాలో రచ్చ మామూలుగా ఉండదు. ఏప్రిల్ 8వ తేదీ కోసం అభిమానులు చాలా కాలంగా వెయిట్ చేస్తున్నారు. ముఖ్యంగా అట్లీ దర్శకత్వంలో రాబోతున్న తన 22వ సినిమా ఏఏ22 నుంచి ఏదైనా ఒక అదిరిపోయే వీడియో అప్డేట్ వస్తుందని అందరూ ఆశించారు. అయితే ఇప్పుడు సీన్ మారింది. ఫ్యాన్స్ ఆశించిన గ్లింప్స్ లేదా టీజర్ ఈసారి రావడం లేదని తెలుస్తోంది. దీనికి బదులుగా కేవలం టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తోనే మేకర్స్ సరిపెట్టే అవకాశం ఉంది. సాధారణంగా ఇంత పెద్ద ప్రాజెక్టుల విషయంలో గ్లింప్స్ రాకపోవడం అనేది అభిమానులకు కొంత నిరాశ కలిగించే విషయమే. కానీ ఇక్కడ దర్శకుడు అట్లీ ఒక పక్కా ప్లాన్‌తోనే అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. కేవలం పుట్టినరోజు కదా అని ఏదో ఒక వీడియోను హడావిడిగా వదలడం కంటే, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా ఉండటమే మేలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే రిస్క్ తీసుకోకుండా కేవలం ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌తోనే సినిమాపై ఉన్న క్రేజ్‌ను మెయింటైన్ చేయాలని టీమ్ డిసైడ్ అయ్యింది. అసలు విషయానికి వస్తే, ఈ అప్డేట్ ఆగిపోవడానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ అని తెలుస్తోంది. ఇదొక సైన్స్ ఫిక్షన్ సినిమా కావడంతో గ్రాఫిక్స్ పనితనం చాలా కీలకం. ప్రస్తుతం అనుకున్న స్థాయిలో విజువల్ అవుట్‌పుట్ రాకపోవడంతో, అరకొర విజువల్స్‌తో టీజర్‌ను రిలీజ్ చేయడం కంటే దాన్ని పక్కన పెట్టడమే ఉత్తమమని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఏదో ఒక వీడియోను రిలీజ్ చేసి ఆ తర్వాత నెగిటివ్ బజ్ తెచ్చుకోవడం కంటే, పర్ఫెక్ట్ టైమ్ కోసం వెయిట్ చేయడం మంచి స్ట్రాటజీ అని చెప్పొచ్చు. ఇటీవలి కాలంలో పెద్ద సినిమాలకు సోషల్ మీడియాలో మొదట్లో చిన్న నెగిటివ్ టాక్ వచ్చినా అది సినిమా ఫలితంపై గట్టి ప్రభావం చూపుతోంది. ఒకసారి నెగిటివ్ ఇంప్రెషన్ పడితే దాన్ని మళ్ళీ పాజిటివ్ గా మార్చుకోవడానికి చిత్ర బృందం చాలా కష్టపడాల్సి వస్తోంది. అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది అత్యంత భారీ బడ్జెట్ సినిమా కావడంతో, మొదటి అడుగులోనే ఎలాంటి తప్పులు జరగకూడదని అట్లీ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. మంచి కంటెంట్ ఉన్నప్పుడు అది కొంచెం ఆలస్యంగా వచ్చినా ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటారు. ఇక మేకర్స్ ఇవ్వబోయే అప్డేట్ ఎలా ఉంటుందో చూడాలి.



# బిజినెస్ న్యూస్



## రూపాయి తెచ్చిన లాభాలు



రూపాయిలో స్పెక్యులేటివ్ ట్రేడ్ నియంత్రణకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టడంతో డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ గణనీయంగా పుంజుకుంది. గురువారం రూపాయి ట్రేడింగ్ డాలర్‌తో పోలిస్తే 94.62 వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత 188 పైసలు పెరిగి 92.82 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 152 పైసల లాభంతో 93.18 వద్ద ముగిసింది. 2013 తర్వాత డాలర్‌తో పోలిస్తే, రూపాయి విలువకు అత్యధిక ఒక రోజు లాభం ఇదే. రూపాయి గణనీయంగా పుంజుకోవడం స్టాక్ మార్కెట్‌కు ఎనలేని సానుకూలత తెచ్చిపెట్టింది. భారీ నష్టాలతో ఆరంభమైన సెన్సెక్స్, రోజులో కనిష్ఠ స్థాయి నుంచి సుమారు 2,000 పాయింట్లు కోలుకుని, లాభాల్లో ముగిసింది. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు ఇందుకు ఉపకరించాయి. బ్రెంట్ ముడి చమురు 7.67% పెరిగి 108.90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా.. ఐరోపా మార్కెట్లు ప్రతికూల ధోరణిలోనే ఆరంభమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 872 పాయింట్ల నష్టంతో 72,262.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,134.32) ఆరంభమైంది. ఆ తర్వాత నష్టం 1588 పాయింట్లకు చేరి, సూచీ 71,545.81 పాయింట్లకూ దిగివచ్చింది. అక్కడ నుంచి పుంజుకుంటూ వచ్చిన సూచీ.. చివరకు 185.24 పాయింట్ల లాభంతో 73,319.55 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే గరిష్ఠమైన 73,568.54 ప్రకారం చూస్తే.. కనిష్ఠ స్థాయి నుంచి సూచీ 2,023 పాయింట్లు పుంజుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 33.70 పాయింట్లు పెరిగి 22,713.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 22,182.55 వద్ద కనిష్ఠాన్ని; 22,782.30 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మూడు రోజులే ట్రేడింగ్ జరిగిన ఈ వారంలో మొత్తం మీద సెన్సెక్స్ 264 పాయింట్లు; నిఫ్టీ 107 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 11 మినహా మిగతావన్నీ లాభాల్లోనే ముగిశాయి. ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 3.47%, టెక్ మహీంద్రా 2.67%, ఇన్ఫోసిస్ 1.9%, టీసీఎస్ 1.8% అధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.21%, బజాజ్ ఫైనాన్స్ 1.13% పెరిగాయి. ఏషియన్ పెయింట్స్ 2.46%, ఎటర్నల్ 2.13%, సన్‌ఫార్మా 1.96%, ఎన్‌టీపీసీ 1.33%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.31% తగ్గాయి. సాయి పేరెంటెరల్స్ షేరు, ఇష్యూ ధర రూ.392తో పోలిస్తే బీఎస్ఈలో 3.32% అధికంగా రూ.405 వద్ద ఈ షేరు నమోదైంది. చివరకు 3.67% లాభంతో రూ.406.40 వద్ద ముగిసింది. వ్యాపార లక్ష్యాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తూ, నియంత్రణ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని, కార్యకలాపాల్లో పారదర్శకత అవలంబిస్తామని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. అనిల్‌కుమార్ తెలిపారు. హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్‌కు వారణాసిలోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్ నుంచి రూ.179.79 కోట్ల కాంట్రాక్టు లభించింది. రైలు ఇంజిన్లలో అమర్చే అత్యంత ఆధునిక కవచ్ 4.0 ఆన్‌బోర్డు పరికరాల సరఫరా, పరీక్షలు లాంటి బాధ్యతలను హెచ్‌బీఎల్ చేపట్టనుంది. టెలికాం, పర్యావరణ రంగాల నుంచి రూ.42.50 కోట్ల విలువైన పనులను బొండాడ ఇంజినీరింగ్ దక్కించుకుంది. తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి కమ్యూనికేషన్ టవర్లు, పరికరాల గదుల సరఫరాకు ఆర్డర్ లభించింది.


## మహీంద్రా వాహనాల ధరల పెంపు



ముంబయి: ఈనెల 6 నుంచి విద్యుదేతర ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల ధరలను 2.5% వరకు పెంచనున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా గురువారం ప్రకటించింది. సంప్రదాయ ఇంధన ఇంజిన్ల (ఐసీఈ)తో నడిచే ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల సగటు ధరలు 1.6% పెరుగుతాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. మోడల్, వేరియంట్‌ను బట్టి ధరల పెంపు వేర్వేరుగా ఉంటుందని పేర్కొంది. కంపెనీ ఇటీవల ఆవిష్కరించిన ఎక్స్‌యూవీ7ఎక్స్ఓ వాహనం ధర తొలి 40,000 మంది కొనుగోలుదార్లకు మాత్రం పెరగదని, ఇతరులకు పెంపు వర్తిస్తుందని వివరించింది. విద్యుత్తు మోటార్‌సైకిల్ రోడ్‌స్టర్ 9.1 కేడబ్ల్యూహెచ్ ధరను రూ.60,000 తగ్గిస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించింది. సంస్థ సొంతంగా అభివృద్ధి చేసి, ఉత్పత్తి చేస్తున్న 4680 బ్యాటరీసెల్ ధరకు అనుగుణంగా ఈ బైక్ ధరను తగ్గిస్తున్నట్లు వివరించింది. గిగాఫ్యాక్టరీలో సెల్ ఉత్పత్తి పెరిగే కొద్దీ, వ్యయాలు తగ్గుతున్నాయని, ఈ ప్రయోజనాన్ని కొనుగోలుదార్లకు బదిలీ చేస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. ఇప్పటివరకు ఈ బైక్ ధర రూ.1,89,999 కాగా, ఇకపై రూ.1,29,999 అవుతుంది. కొన్ని ఛానళ్ల ద్వారా, పరిమిత సంఖ్యలో వాహనాలే ఈ ధరకు లభిస్తాయని సంస్థ పేర్కొంది. ఏప్రిల్ 3న సాయంత్రం 6:00 - 9:00 గంటల మధ్య సంస్థ వెబ్‌సైట్‌లో ఈ బైక్‌ను బుక్ చేసుకోవచ్చు.



## ఫార్మాపై నూరు శాతం టారిఫ్.. భారత కంపెనీలపై ప్రభావమెంత?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ వార్ ప్రకటించారు. విదేశాల నుంచి దిగుమతయ్యే పేటెంట్ పొందిన మందులపై నూరు శాతం పన్ను విధించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఆయన సంతకం చేశారు. ఔషధాలు, ఔషధ ముడి పదార్థాల దిగుమతుల వల్ల జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందని, అందుకే సుంకాలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫార్మాపై సుంకాలకు వైట్‌హౌస్ సిద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో గురువారం దేశీయ ఫార్మా స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇంతకీ టారిఫ్‌ల ప్రభావం భారతీయ కంపెనీలపై ఏ మేర ఉంటుంది? 'మోస్ట్ ఫేవర్డ్' కింద ఒప్పందాలు చేసుకున్న ఫార్మా కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటుచేస్తే.. వాటి పేటెంట్, ఇతర ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలూ ఉండవు. అమెరికా ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోని కంపెనీల పేటెంట్ మందులపై 100% వరకు దిగుమతి సుంకం విధిస్తారు. ధరల ఒప్పందం కుదుర్చుకోకుండా ఒకవేళ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నట్లయితే ప్రస్తుతం 20% పన్ను ఉంటుంది. అది నాలుగేళ్లలో 100%కి పెరుగుతుంది. ప్రస్తుతానికి జనరిక్, బయోసిమిలర్, అత్యవసర మందులకు ఈ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. దేశీయ కంపెనీలు అత్యధికంగా జనరిక్ మందులను అమెరికాకుకు ఎగుమతి చేస్తుంటాయి. ఈ మందులపై ప్రస్తుతం పన్ను లేదు కాబట్టి, భారత ఫార్మా రంగానికి టారిఫ్‌ల భారం ప్రస్తుతానికి లేనట్లే. భవిష్యత్తులో జనరిక్ మందులను కూడా సమీక్షిస్తామని వైట్‌హౌస్ పేర్కొంది. ఒకవేళ జనరిక్ మందులపై పన్నులు విధిస్తే, భారత కంపెనీలకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అయితే, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా, బయోకాన్ వంటి కంపెనీలు జనరిక్ మందులతో పాటు పేటెంట్ మందులు కూడా అమెరికాలో విక్రయిస్తున్నాయి. కాబట్టి ఆయా కంపెనీలపై పన్నుల భారం పడే అవకాశం ఉంటుంది. టారిఫ్‌లపై చర్చలు జరిపేందుకు పెద్ద కంపెనీలకు 120 రోజులు, మిగతా సంస్థలకు 180 రోజుల సమయమిచ్చింది.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై,దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ,మహనీయుల జీవిత చరిత్రలను జయంతి,వర్ధంతి కార్యక్రమాల ద్వారా స్మరించుకోవడం తో పాటు నేటి తరానికి తెలియజేసే అవకాశం లభిస్తుందన్నారు.అనంతరం బీసీ సంఘాల నాయకులు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్,ఎమ్మెల్యేలు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్,జిల్లా బిసి అభివృద్ధి అధికారి సోనియా,పట్టణ తహసిల్దార్ సంపత్ శ్రీనివాస్,కౌన్సిలర్ శ్రీనివాస్,వివిధ బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మిస్ యు ఎస్ ఏ (తెలుగు) కు ఎంపికైన యడవరం జి. ప్రణీతారావు



**కామారెడ్డి,ఏప్రిల్ 03.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** మిస్ యు ఎస్ ఏ తెలుగు 2026 సంవత్సరానికి గాను కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం యాడవరం గ్రామానికి చెందిన గన్నమనేని ప్రణీతారావు ఎంపికైంది. గన్నమనేని మంగమ్మ రవీందర్రావు కూతురైన ప్రణిత రావు అమెరికాలో చదువుకుంటూ ఉద్యోగం చేస్తుంది. మిస్ యు ఎస్ ఏ లో పాల్గొనే అవకాశం తెలుగింటి యూత్ కి రావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఫైనల్ పోటీలో విజయం సాధించాలని ఆకాంక్షించారు 9866 018842 మొబైల్ నెంబర్ కు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుంచి చిన్నగా వీడియో ద్వారా ఎక్కువ మొత్తంలో ఆశీర్వాదాలు పంపిస్తే ఈ నెల 04 తేదీన జరిగే గ్రాండ్ ఫినాల్లో ఆ యూత్ కి అత్యంత ఎక్కువ గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి..

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**



**నిర్మల్, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు




**మందమర్రి ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రేపు శనివారం 04-04-2026 ఉదయం 06:00 గంటల నుండి చైర్‌పర్సన్ ఉ వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, అటవీ అధికారులు, కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు మరియు ఎస్‌పీఓలకు ఈ నిషేధాలు వర్తించవని స్పష్టం చేశారు.చట్టపరమైన అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకో లు, ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని, ఎవ్వరు కూడా కర్రలు, కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సీపీ తెలిపారు. మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు. 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో, చట్ట ప్రకారం వారి మీద చర్యలు తీసుకోబడతాయి అని సీపీ తెలిపారు.

# ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చారిత్రాత్మకం

**కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**జగిత్యాల,ఏప్రిల్ 03(నేటి మన దేశమ్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ -జవాబు దారీ తనం బిల్లు -2026 చారిత్రాత్మకం అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం -2026 బిల్లు అసెంబ్లీ లో ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుల ఫ్లెక్సీ కి పాలాభిషేకం,కృతజ్ఞతల సమావేశం నిర్వహించారు.అనంతరం జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి,సామాజిక భాద్యత తోనే ఈ బిల్లు సాధ్యమైనదని కొనియాడారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూవయో వృద్ధుల సంరక్షణ చట్టం -2007, దీనికి తోడుగా అసెంబ్లీ లో అ మోదించిన ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ బిల్లు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ బిల్లు ఆమోదంతో వృద్ధుల ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డి పై, ప్రభుత్వం పై ఉంటాయన్నారు.ఈ చట్టంతో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల తల్లి దండ్రులకు సత్వర న్యాయం జరుగుతుందని, అలాగే అమ్మా నాన్నలను పట్టించుకోని అన్ని వర్గాల కొడుకులకు, కూతుర్లకు, వారసులకు సైతం సత్వర న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి. యాకూబ్,కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం,, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,కోశాధికారి నల్ల లక్ష్మి నారాయణ,ఉపాధ్యక్షులు ఎం.డి. సైఫోద్దీన్, రాజయ్య,వెంకటేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అన్నం లావణ్య, శీలం వేణు గోపాల్, గడ్డమీది పవన్, కౌన్సిలర్ సోగ్రాభీ, కోరుట్ల డివిజన్ కార్యవర్గ సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు, కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**





**జగిత్యాల, ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి)::** జిల్లాలోని కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.గురువారం అర్ధ రాత్రి కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అశోక్ కుమార్ తోకలిసి పరిశీలించి,స్వాములకు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు.భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, క్యూ లైన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పోలీస్ బృందం సీసీ కెమెరాలు ఫుటేజ్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆలయ ఈవో అంజనా రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ డిపిఓ మదన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య సేవలు రైతులకు ఎంతో కీలకం

**1962 సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి**

**స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. బగీశ్ మిశ్రా**



**జగిత్యాల, ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి)::** పశువైద్య సేవలు రైతులకు ఎంతో కీలకమని, 1962 సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బగీశ్ మిశ్రాసూచించారు.జగిత్యాల జిల్లాలో జీవీకే ఇఎం ఆరై దచీశీఅవగ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 1962 సంచార పశు వైద్య వాహనాలను, 108 అంబులెన్స్ తోపాటు 102 అమ్మ ఒడి వాహనాలను శుక్రవారం స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బగీశ్ మిశ్రా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, కరీంనగర్ జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య లతో కలిసి తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా 1962 మొబైల్ వెటర్నరీ యూనిట్ల పనితీరు, సిబ్బంది సేవల నాణ్యత, పశువులకు అందిస్తున్న చికిత్స విధానాలను సమగ్రంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు సమయానికి అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు.అలాగే పశువుల యజమానులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అత్యవసర కాల్స్‌కు స్పందించే విధానం, ఫీల్డ్ విజిట్లు, మందుల లభ్యత మరియు రికార్డు నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా డాక్టర్ బగీశ్ మిశ్రా మాట్లాడుతూ, పశువైద్య సేవలు రైతులకు ఎంతో కీలకమని, 1962 సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని సిబ్బందికి ఆదేశించారు. వాహనాలలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు..సేవల నాణ్యతను మెరుగుపరచేందుకు అవసరమైన సూచనలు ఇచ్చారు, ఫీల్డ్ స్థాయిలో సమన్వయం పెంచాలని, రికార్డు నిర్వహణను కచ్చితంగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 1962 వెటర్నరీ డాక్టర్ స్నేహ, డాక్టర్ రక్షిత, పారవిట్ మానస, మహేష్, మల్లేష్, పైలట్ వేణు ,నరేష్ 108-ఈఎంటీ సంధ్య ,పైలట్ కుమారస్వామి, 102 -పైలట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాపాలన ప్రణాళికతో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంకు చర్యలు

**- మున్సిపల్ ఛైర్పర్సన్ పుల్కం రాజు**



**వేములవాడ, ఏప్రిల్ 03: నేటి మన దేశమ్ ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న '99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో నిర్వహించిన పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన స్థానిక కౌన్సిలర్ నరాల శేఖర్‌తో కలిసి స్వయంగా పర్యవేక్షించారు.వార్డులోని మురికి కాల్వల శుభ్రత పనులను దగ్గరుండి పరిశీలించిన చైర్మన్, వైస్ చైర్మన్ పనుల నాణ్యతపై మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ కాకుండా, దోమల వ్యాప్తి నివారణకు ముందస్తు చర్యలుగా కాల్వల పూడికతీత పనులు చేపడుతున్నట్లు వివరించారు. 'ప్రజాపాలన' ప్రణాళిక ద్వారా క్షేత్రస్థాయి సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సహకారంతో 21వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వార్డులో ప్రతి వీధిలో పారిశుధ్య సమస్యలు లేకుండా చూడటం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో కంటి వైద్య శిబిరం




**కామారెడ్డి ,ఏప్రిల్ 03.( నేటి మనదేశమ్ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అరేయ్వ్ ఆలివ్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో లయన్స్ క్లబ్ వారి సహకారంతో కంటి పరీక్ష శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి డి.ఎస్.పి ఎస్. శ్రీనివాస్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో ఎల్లారెడ్డి ప్రాంతానికి చెందిన స్థానిక డ్రైవర్లు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందికి కంటి పరీక్షలు చేసుకోవడం జరిగింది. మొత్తం సుమారు 62 మంది ఈ శిబిరంలో పాల్గొని తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.రోడ్డు ప్రమాదల నివారణ దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ముఖ్య అతిథి ఎల్లారెడ్డి డి.ఎస్.పి ఎస్. శ్రీనివాస్ రావు అభిప్రాయపడ్డారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎల్లారెడ్డి పోలీసులను. డి.ఎస్.పి అభినందించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సిఐ . రాజారెడ్డి ఎల్లారెడ్డి ఎస్ఐ . మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత బానోత్ ప్రణిత కి సన్మానం

**-లంబాడా జెఏసి జిల్లా నాయకులు ఆత్మారాం బానోత్**



**ఆదిలాబాద్ ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ల్లాలో ఈటి వల్ల నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలో డిసిసి కార్యదర్శిగా నియమించిన నార్నూర్ వాస్తవ్యులు తన సమీప బంధువు అయినా బానోత్ ప్రణిత సూరజ్ దంపతులకు లంబాడా జెఏసి జిల్లా నాయకులు ఆత్మరాం బానోత్ ఆదిలాబాద్ పట్టణం లోని వారి స్వగృహం యందు మర్యాద పూర్వక కలిసి పూల బొకే అందించి శాలువా తో ఘనంగా సన్మానం చేసి మిఠాయి పంచి శు భాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ లో,ప్రభుత్వం పరంగా నామినేటెడ్ ఉన్నత పదవులు పొంది అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం పరంగా అందె ఫలాలు అందెలా సేవలు అందించాలని లంబాడా సమాజము అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాధస్తూ మహేందర్,కావేటి మోహన్,ఆడే రఘునాథ్ భగవండ్లు,గజానంద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** శుక్రవారం రోజు పట్టణంలోని టీచర్స్ కాలానికి చెందిన జక్కుల సత్యనారాయణ – కీర్తన గృహ ప్రవేశానికి డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్,మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ తో కలిసి హాజరై వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా మజ్జిగ పంపిణీ




**మల్కాజిగిరి, ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )**మల్కాజిగిరి చౌరస్తాలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ఫ్రాన్సిస్, బెండేక్, డిసిల్వ, ఆంటోనీ, బబ్బి, మూర్తి, హరిక్, హరి, భరత్ కుమార్ తదితర క్రైస్తవ సహోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, కిషోర్ పాల్గొన్నారు.భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు

## శ్రీ వనదుర్గ పెద్దమ్మ దేవాలయం నందు పున్న రాజేశ్వర్ కు సన్మానించారు




**కామారెడ్డి,ఏప్రిల్ 03.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**దోమకొండ గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం శ్రీ వనదుర్గ పెద్దమ్మ దేవాలయం నందు 28వ వార్షికోత్సవమునకు పున్న రాజేశ్వర్ ముదిరాజ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ని ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించిన దోమకొండ ముదిరాజ్ సంఘ సభ్యులు.

## అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బత్తుల నారాయణ, బండారి సురేందర్ రెడ్డి




**కామారెడ్డి,ఏప్రిల్ 03.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో భాగంగా గురువారం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భోపాల్, కోశాధికారిగా వితల్రావు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడుల కార్యదర్శిగా యాదగిరి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులకు పోటీ ఉండటంతో ఆరుగురు పోటీలో నిలువగా వీరికి ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఎన్నికల్లో గంగరాజు, సంజిత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్ గెలుపొందారు. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుందని బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సూచనల మేరకు ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి ఈ కార్యవర్గం 2027 ఏప్రిల్ వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారి వైద్య అమృత రావు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నా ప్రొఫెసర్ బోజు శ్రీనివాస్



**హుస్నాబాద్ ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** డాక్టర్. బిఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగం ప్రొఫెసర్ బోజు శ్రీనివాస్ శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రొఫెసర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిషోర్, జిల్లా మీడియా కన్వీనర్ జాల శ్రీనివాస్‌తో పాటు ఆలయ అర్చకులు భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి.

- కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03,( నేటి మనదేశమ్),**జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు. జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 01 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్ కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు.శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పన కు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాల ని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**





**జగిత్యాల, ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి)::**దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూదొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు.ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడిగా నిలిచారని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన మహా యోధుడని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఏఎంసీ ఛైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,బీసీ వెల్ఫేర్ అధికారి సుజాత,జిల్లా వెటర్నరీ అధికారి డా.నరేష్,డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్,ఏవో హాఖీం,స్తానిక కౌన్సిలర్ ప్రశాంత్ రావు,మున్సిపల్ కౌన్సిలర్ లు కురుమ సంఘం సభ్యులు ,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయండి

**జయంతి వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అడ్లూరి**



**హైదరాబాద్,ఏప్రిల్ 03(నేటి మన దేశమ్ ప్రతినిధి):** బాబు జగ్జీవన్ రామ్ జయంతిని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను శుక్రవారం హైదరాబాద్ లో మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రతి ఏటా ఏప్రిల్ 5వ తేదీన నిర్వహిస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రి వర్గంలో పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనూ కార్మిక శాఖ మంత్రి గా పనిచేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రక్షణ, వ్యవసాయశాఖ మంత్రితో పాటు దేశ ఉప ప్రధానిగా పని చేసి దళితుల అభ్యున్నతికి కృషి చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఏప్రిల్ 5వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలు చేయాలి**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**జగిత్యాల/పెగడపెల్లి,ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి):**గత రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి జిల్లాలోని మామిడి రైతులు మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెగడపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఈదురుగాళ్లకు నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే పరిశీలించాలని కోటి ఆశలతో పంటలను సాగుచేసిన రైతుల పట్ల ప్రకృతి కన్నెర్ర చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకం అందుబాటులో లేనందున రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారంగా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఆకర్షణీయ పథకాలతో రెండు లక్షలు రుణమాఫీ ఎకరాకు 15,000 రైతు భరోసా కౌలు రైతులకు కూడా రైతు భరోసా 500 రూపాయల బోనస్ కూడ ఇస్తామంటూ బోగస్ మాటలు చెప్పి రైతుల ఓట్లు వేయించుకొని రైతే రాజు అని వెన్నులిరుగదన్నారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఇదిగో రైతు భరోసా అదిగో రైతు భరోసా అంటూ ప్రభుత్వం ఇంతవరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో ఎకరానికి మాత్రమే వేసి చేతులు దులుపుకుందని మిగతా నిధులు జమ చేయలేదని అన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండ ఉన్న సమయంలో అకాల వర్షాలు కురవడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా నిధులు విడుదల చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య మండల నాయకులు కడారి జనార్ధన్ కోట మల్లేష్ జక్కుల హరీష్, తడగొండ శ్రీనివాస్, పెద్ది బీరయ్య,రాజిరెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి)::** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల అభివృద్ధికి సానుకూలంగా ఉన్నందున జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారంజగిత్యాల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల అభివృద్ధి పనులపై జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగాసమీక్ష లో పలు అంశాలను చర్చించారు.జగిత్యాల పట్టణానికి 50 కోట్ల యూఐడీఎఫ్ నిధులు 12.5 కోట్ల రాష్ట్ర నిధులు టెండర్ లలో 8 ప్యాకేజీలు గా చేసి పిలిచినా,కాంట్రాక్టర్ లు రాని వాటికి కొద్దిపాటి మార్పులు చేసి మరల టెండర్ పిలవాలని, ఇది రాష్ట్ర వ్యాప్తంగా పిలవడం జరిగిందని అన్నారు.సోమవారం సీడీఎంఏ ఇంజనీర్ ఇన్ చీఫ్ అపాయింట్మెంట్ తీసుకోవడం జరిగిందని, జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు ,టౌన్ ప్లానింగ్ పై ఆయన కు పలు వినతులు చేస్తామన్నారు.జగిత్యాల పట్టణంలో ముఖ్య వీధులు ప్రధాన రోడ్డులు డ్రైనేజీ లు పూర్తి చేయటానికి,పట్టణానికి సంబంధించిన టౌన్ ప్లానింగ్ ,అసెస్మెంట్ ,ఇంటి నెంబర్ విషయం లో ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి కి విన్నవించి ,యావర్ రోడ్డు జగిత్యాల ప్రజల చిరకాల కల అని,టౌన్ ప్లానింగ్ అధికారులు పై వాటి పై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని,కౌన్సిల్ ఆమోదం తెలిపిన పనుల పై నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వం జగిత్యాల అభివృద్ధికి సానుకూలంగా ఉన్నందున జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ స్పందన,టీపీవో శ్రీనివాస్,ఏఈలు అనీల్, లక్ష్మి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిల్వరాజు కిడ్నాప్ కేసులో ముద్దాయిల అరెస్ట్

**కేసును ఛేదించిన ఎస్ఐ అబ్దుల్ ఖలీక్‌కు అభినందనలు**



**మధిర ప్రతినిధి/ ముదిగొండ, ఏప్రిల్ 3, నేటి మన దేశమ్.** ముదిగొండ మండలం పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు ప్రస్తుత సర్పంచ్ భర్త పాము సిల్వరాజును కిడ్నాప్ చేసిన కేసులో ముదిగొండ పోలీసులు కీలక పురోగతి సాధించిన విషయం తెలిసినదే . ఈ ఘటనకు సంబంధించి మొత్తం 10 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ కేసును ఛేదించడంలో ముదిగొండ పోలీసుల చాకచక్యం, సమయస్ఫూర్తి స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా ఎస్ఐ అబ్దుల్ ఖలీక్ విచారణలో ప్రతిభ కనబరిచి, కేసును త్వరితగతిన పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాడు.అబ్దుల్ ఖలీక్ కృషిని గుర్తించిన ఉన్నతాధికారులు అతన్ని అభినందించి ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసుల కృషి ఇలాగే కొనసాగాలని సూచించారు.ఈ ఘటనతో ప్రాంతంలో ప్రజల్లో నమ్మకం పెరిగింది. పోలీసులు సమర్థంగా పనిచేస్తున్నారని స్థానికులు అభినందిస్తున్నారు.

# ‘ఎల్‌నినో’తో తక్కువ వర్షాలు



**విజయనగరం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ఎల్‌నినో ఏర్పడే పరిస్థితులు ఉన్నా యని, దాని ప్రభావంతో జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తెలి పారు. ఎపి సామూహిక ప్రకృతి వ్యవసాయం, ఎపి రైతు సాధికారిక సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణను గురువారం కలెక్టర్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్షాభావ పరిస్థితులను తట్టుకొనే, రసాయన ఎరువులు లేని, తక్కువ పెట్టుబడి గల ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు అవలంబించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాలను త్వరగా పూర్తిచేసి ఖరీఫ్‌కు ముందే రైతుల వద్దకు చేర్చాలని తెలిపారు. జిల్లాలో నూరు శాతం రైతులు ప్రకృతి వ్యవసాయానికి మారేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వారిని ప్రోత్సహించాలని సూచించారు. రసా యన ఎరువుల వాడకంతో నిస్సారమైన భూమి, ప్రకృతి వ్యవ సాయం ద్వారా సారవంతం అవుతుందని, ప్రజలకు ఆరోగ్య వంతమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో...

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు, ఎపి సిఎన్ఆర్ఎఫ్ సంస్థ డిపిఎం ఆనందరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారు లు, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, రైతు సాధికారిక సంస్థ అధికారులు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.సింహా చలం, ఎం.శంక ర్రావు, సిఐటియు నాయకులు బి.సూరిబాబు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని 36 కోట్ల మంది కార్మిక వర్గం ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేసినప్పటికీ నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ 1నుంచి అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ లేబర్ కోడ్లకు నిరసనగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.శివ, పి.వరదరాజు, బి.రవి, గుంపస్వామి, ఆనంద్, గంగరాజు, సుజాత, ఇప్పలమ్మ, పాపలమ్మ, లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.కొమరాడ : కేంద్ర ప్రభు త్వం నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. బ్లాక్ డే సందర్భంగా కార్మికు లతో కలిసి మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్లకు నిరసనగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని, ఆ దిశగా భవిష్యత్తులో జరిగే పోరాటాలకు కార్మికులు, రైతులు, కూలీలు, దళితులు, గిరిజ నులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. వీరఘట్టం : లేబర్ కోడులను రద్దు చేయాలని గురువారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ వర్కర్లు నిరసన చేపట్టారు.

# సీసీ రహదారులను ప్రారంభించిన మంత్రి డోలా



**టంగుటూరు, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం శివపురం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ పథకం నిధులు రూ.25 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను గురువారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పలు వురు అధికారులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రానున్న రెండేళ్లలో గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్డు, డ్రైనేజీలను పూర్తి చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, ఒకటో తేదీన పింఛన్లను పంపిణీ చేస్తున్నా మన్నారు. సూపర్ సిక్స్ పథకంలోని ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ రాచగర్ల వెంక ట్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లం జయంతి బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, తహ సీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన పుర కమిషనర్ నయీం మహమ్మద్



**అధోని, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** ఆదోని పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఉన్న అన్న క్యాంటీన్‌ను గురువారం ఉదయం పురపాలక సంఘం కమిషనర్ నయీం మహమ్మద్ పరిశీలించారు. అల్పాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడారు. క్యాంటీన్‌లో సమస్యలు సృష్టించిన, సిబ్బంది ప్రవర్తన తీరు ఇబ్బందికరంగా ఉంటే క్యాంటీన్‌లో క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు. పరిశుభ్రతను పాటించి, శుద్ధి నీటిని అందించాలని సిబ్బందిని కోరారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం : ఎస్‌పి




**చీపురుపల్లి, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి ఎఆర్ దామోదర్ అన్నారు. చీపురుపల్లి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన సర్కిల్ భవనాన్ని చీపురుపల్లి డిఎస్‌పి ఎస్ రాఘవులతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి విశ్రాంత ఉద్యోగులు సైబర్ మోసాలకు ఎక్కువ శాతం గురవుతున్నారన్నారు. ఫోన్ కాల్స్ ద్వారా అరెస్టు చేస్తామంటూ భయపెట్టిన వారిని నమ్మకుండా అవసరమైతే 1974 నెంబర్‌కు గాని డయల్ 100కు గాని ఫోన్ చేసి పోలీసులు సహకారం తీసుకోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని హెల్మెట్లు ధరించాలన్నారు. హెల్మెట్లు ధరించిన కారణంగా సుమారు జిల్లాలో 200 మంది మృత్యువాత పడ్డారని తెలిపారు.

# చోడి, మొక్కజొన్న పంటలపై అవగాహన



**పద్మనాభం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఆత్మ పథకంలో భాగంగా రైతులకు చోడి మొక్కజొన్న పంటలపై సస్యరక్షణ చర్యలను భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బొడ్డేపల్లి విజయకుమార్ గురువారం వివరించారు. చోడి కొనుగోలు కేంద్రం త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఏప్రిల్ రెండో వారంలో నువ్వులు 100 శాతొ రాయితీ మీద సరఫరా చేస్తామన్నారు. ప్రతి రైతూ రైతు రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని చెప్పారు. చోడి పంటలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ, మొక్కజొన్న పంటలో ఎరువులు వినియోగం గురించి కృషి విజ్ఞాన కేంద్రం కొండంపూడి శాస్త్రవేత్త రాజ్‌కుమార్ విపులంగా వివరించారు. కార్యక్రమంలో పద్మనాభం సొసైటీ ప్రెసిడెంట్ ఎం.అప్పలనాయుడు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ డాక్టర్ జ్యోతిర్మయి, వ్యవసాయ సహాయకులు దిలీప్ గౌస్, రైతులు పాల్గొన్నారు.

# ‘జ్యోతిర్గమయ’తో ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి




**మధురవాడ, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** జ్యోతిర్గమయ కార్యక్రమం ద్వారా సమాజంలో జీవిస్తున్న ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తు న్నట్లు విశాఖ పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఎండాడ మహిళా పోలీస్ స్టేషన్ వద్ద అవకాశాలు లేని ట్రాన్స్ జెండర్లకు గురువారం జ్యోతిర్గమయ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెం డర్లు సిగల్ పాయింట్‌లు, షాప్‌ల వద్ద భిక్షాటన చేయడం, కొన్ని సందర్భాలలో సామాన్యులపై దౌర్జన్యాలకు పాల్పడటంపై ఫిర్యాదులొచ్చాయని తెలిపారు. దీనిపై ట్రాన్స్ జెండర్లు, వారి గురువు లతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకొని, వారికి సమాజంలో గుర్తింపు కలిగే జీవనం కలిగిం చేందుకు జ్యోతిర్గమయ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల వివరా లను సేకరించి వారి విద్యార్హతలను ఉద్యోగ అవకాశాలు, వ్యాపార రుణాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 20 మందికి జివిఎంసిలో ఉపాధి జివిఎంసిలో 20 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి కల్పించినట్లు పోలీసు కమిషనర్ తెలిపారు. మరో ఆరుగురికి స్వయం ఉపాధిలో భాగంగా పాన్?, కిరణాషాప్‌ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణాలు కల్పించినట్లు వివరించారు.

# లేగదూడల సంరక్షణే లక్ష్యం



**మేదరమెట్ల, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** లేగదూడల సంరక్షణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఈవో మురళీకృష్ణ అన్నారు. కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన లేగ దూడల ప్రదర్శన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దూడల మరణాల శాతం తగ్గించేందుకు కృషి చేస్తు న్నట్లు తెలిపారు. దూడలకు వస్తున్న వ్యాధులు.. వాటికి అందించే చికిత్సల గురించి వివ రించారు. పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లేగ దూడల ప్రదర్శన నిర్వహించి విజేతలకు బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో...

అద్దంకి పశుసంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మయ్య, వైద్యులు సైదయ్య, రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు కరిచేటి రాం బాబు, శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొన్నారు.

# పిఆర్ఎస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** మండలంలోని కుమిలి గ్రామంలో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన పిఆర్ఎస్ కమ్యూనిటీ హాల్‌ను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాల్‌ను ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు పొట్లూరి ఆర్థిక సహకారంతో, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కుమిలి గ్రామం, పరిసర ప్రాంతాల ప్రజల సామాజిక అవసరాలను తీర్చడంలో ఈ కమ్యూనిటీ హాల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి, అత్యాధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మించి అందించిన ఎస్ఎంఎస్ ఫార్మాస్యూటికల్స్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ గ్రామస్తుల సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడు తుందని, దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ఎంఎస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు పొట్లూరి మాట్లాడుతూ సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా తమ సంస్థ విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ అవసరం ఉందని గ్రామ పెద్దలు కోరడంతో రూ.1.60 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించామని చెప్పారు. కొప్పెర్ల గురుకుల పాఠశాలలో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు, పూసపాటిరేగ హైస్కూల్‌లో రూ.1.8 కోట్లతో అదనపు గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పతివాడ, గుంపాం గ్రామాల్లో కూడా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మహంతి చిన్నమనాయుడు, మహంతి శంకర్రావు, దల్లి ముత్యాలరెడ్డి, కోట్ల రఘు, పతివాడ శ్రీను, బాల అప్పలరాజు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కుమిలి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ఇంటింటా ప్రచారం



**ఆనందపురం, ఏప్రిల్ 03 (నేటి మనదేశమ్) :** రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే లక్ష్యంతో ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం దుక్కవానిపాలెం, మెట్టమీద పాలెం, పెద్దిపాలెం పంచాయతీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కరపత్రాలు పంపిణీచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌక ర్యాలను వివరిం చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశా లను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. పాఠశాలలో విశాలమైన ఆట స్థలం, ప్రత్యేక వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్యాల నాయుడు వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహామూర్తి తదితరులు ఉన్నారు.

## యుద్ధం తీవ్రరూపం దాల్చితే..
## తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి : చైనా హెచ్చరిక



బీజింగ్ : మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రరూపం దాల్చితే తీవ్ర పరిణామాలు ఉంటాయని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి హెచ్చరించారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్‌కి గురువారం వాంగ్ యి ఫోన్‌చేసి పశ్చిమాసియా ఘర్షణలపై మాట్లాడారు. మధ్యప్రాచ్య యుద్ధం తీవ్రమైతే ప్రాంతీయ స్థిరత్వానికి, ప్రపంచ ఇంధన భద్రతకు ముప్పు వాటిల్లుతుందని వాంగ్ అయి అన్నారు. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. కాగా, ఇరాన్‌లో నెల రోజులకు పైగా కొనసాగుతున్న సంఘర్షణ వల్ల అపారమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించాయి. ఈ ఘర్షణలు సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాల భద్రత పైనా, స్థిరత్వపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది. కాల్పుల విరమణ యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించడంపైనే దృష్టి పెట్టడమే తక్షణ కర్తవ్యం అని వాంగ్ ఫర్హాన్‌కి నొక్కి చెప్పినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. అదే సమయంలో ఉద్రిక్త తలు కొనసాగితే.. కీలకమైన ప్రపంచ ఇంధన కారిడార్ అయిన హోర్ముజ్ జలసంధిలో అస్థిరత కొనసాగడానికి దారితీయవచ్చునని వాంగ్ యి హెచ్చరించారు. అలాగే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చర్యలు ఘర్షణను పెంచకుండా ఉండాలి. అనధికారిక సైనిక చర్యలను చట్టబద్ధం చేయకూడదు. లేకపోతే పరిణామలు వినాశకరంగా ఉంటాయి. దీనివల్ల చిన్న, మధ్యతరహా దేశాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి అని వాంగ్ పేర్కొన్నట్లు ప్రకటన పేర్కొంది. ప్రాంతీయ శాంతిని పునరుద్ధరించడానికి సౌదీ అరేబియాతో కలిసి పని చేయడానికి చైనా సిద్ధంగా ఉందని వాంగ్ తెలిపారు. గల్ఫ్ దేశాల సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడటం, పౌరులు -- సైనికేతర లక్ష్యాలపై దాడులను నిలిపివేయడం, సముద్ర మార్గాల భద్రతను నిర్ధారించడం వంటి అంశాలతో చైనా- పాకిస్తాన్‌లు చొరవతో ఐదు సూత్రాలను ప్రతిపాదించినట్లు కూడా వాంగ్ ఫర్హాన్‌తో ప్రస్తావించినట్లు చైనా విదేశాంగ ప్రకటన పేర్కొంది. వాంగ్ యి మాటలకు ఫైసల్ బిన్ ఫర్హాన్ స్పందించారు. ఈ యుద్ధం ప్రాంతం - ప్రపంచంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. ఈ ఉద్రిక్తతలను తగ్గించి, సంఘర్షణను ముగింపు పలకడానికి ఐక్యరాజ్యసమితి వంటి వేదికలపై చైనాతో సంప్రదింపులు, సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి సౌదీ రాజధాని రియాద్ ఆశిస్తోందని ఆయన అన్నారు.


## ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా నిరసన గళం..



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీలో విభేదాలు రోడ్డెక్కాయి. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చడ్డా తాజాగా విడుదల చేసిన వీడియో సందేశం హాట్ టాపిక్ అయింది. రాజ్యసభలో తమ పార్టీకి కేటాయించిన సమయంలో తనను మాట్లాడకుండా అడ్డుకోవాలని ఆప్ నాయకత్వమే ప్రయత్నిస్తోందన్నారు. దీని కోసమే రాజ్యసభ సెక్రటేరియట్‌కు అధికారి కంగా లేఖ రాసిందని కూడా ఆయన వెల్లడించారు.'నా నోరు నొక్కినంత మాత్రాన, మీరు గెలిచినట్టుకాదు' అంటూ సొంత పార్టీకి రాఘవ్ సూచించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. ఓడించలేరన్నారు. పార్లమెంట్‌లో తాను సామాన్యుడి గొంతుకగా నిలిచినందుకే తనపై ఈ ఆంక్షలు విధించారని రాఘవ్ పేర్కొన్నారు. తనను అణచివేయాలని చూస్తే ఊరుకోనని హెచ్చరిస్తూ, 'నన్ను శాంతంగా ఉన్న నది అను కోవద్దు.. సమయం వస్తే వరదలా మారతాను' అని పార్టీ నాయకత్వానికి సవాల్ విసి రారు.రాఘవ్ తీరుపై ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్, సహా పలువురు తీవ్రంగా స్పందించారు. కేజ్రీవాల్ కష్టాల్లో ఉన్నప్పుడు రాఘవ్ చడ్డా లండన్‌లో ఉండి తప్పించుకున్నారని ఆరోపిం చారు. బీజేపీకి భయపడి ఆయన కేవలం 'సాఫ్ట్' ఇష్యూస్ (ఎయిర్‌పోర్ట్ ఫుడ్ వంటివి) మీద మాట్లాడుతున్నారని, అసలైన రాజకీయ పోరాటం చేయడం లేదని విమర్శించారు.

ఇలా ఉండగా, పార్టీ ఆయన్ని రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఇదే ప్రస్తుత పరిణామాలకు తక్షణ కారణమైంది.

## 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర



న్యూయార్క్ : అంతరిక్ష పరిశోధనల్లో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కతమైంది. 53 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మానవుడు మళ్లీ చంద్రుడి వద్దకు పయనమయ్యాడు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రమండల యాత్ర 'ఆర్టెమిస్-2' దిగ్విజయంగా ప్రారంభమైంది. గురువారం తెల్లవారుజామున 4.06 నిమిషాలకు ఈ ప్రయోగం మొదలైంది. ఈ ప్రాజెక్టులో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి సమీపానికి వెళ్లి పరిశోధనలు చేయనున్నారు. నలుగురు వ్యోమగాముల బందం చంద్రుని చుట్టూ పది రోజుల పాటు ప్రయాణించి, అంతరిక్ష చరిత్రలో సరికొత్త రికార్డులను సష్టించబోతోంది.

విజయవంతమైతే .. నేరుగా చంద్రుడి పైకి

ఆర్టెమిస్-2 అనేది ఒక ప్రయోగం మాత్రమే కాదు. చంద్రునిపై శాశ్వత మానవ ఉనికిని ఏర్పాటు చేసే 'ఆర్టెమిస్ ప్రోగ్రామ్'లో అత్యంత కీలకమైనది. చంద్రుని ఉపరితలంపై మనుషులను దించడానికి ముందు చేసే కీలక పరీక్షలాంటిది. వాస్తవానికి ఈ ప్రయోగం ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 6:24 గంటలకు జరగాల్సి ఉంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో నాసా సాంకేతిక బందాలు సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించడంతో ప్రయోగం సజావుగా సాగింది. ఈ పది రోజుల యాత్రలో వ్యోమ గాములు కీలక పరిశోధనలను చేయనున్నారు. భూమి నుంచి సుమారు 4 లక్షల కిలోమీటర్ల అవతలికి వీరు వెళ్లే అవకాశం ఉంది. వ్యోమగాముల ప్రాణా లను రక్షించే లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్, కమ్యూనికేషన్, నావిగేషన్ వ్యవస్థలు చంద్రుని వద్ద ఎలా పనిచేస్తాయో వీరు పరిశీలిం చనున్నారు. ఈ మిషన్ విజయ వంతమైతే, 'ఆర్టెమిస్ -3' ద్వారా చంద్రునిపై మనుషులను నేరుగా దించే ప్రక్రియ మరింత సులభతరం కానుంది. 1972లో అపోలో-17 తర్వాత, మళ్లీ ఇప్పుడు మానవ మేధస్సు చంద్రుడిని తాకేందుకు సిద్ధమైంది. భవిష్యత్ పరిశోధనలు, ప్రయోగాలలకు ఇది కీలకం కానున్నది.

ఆ నలుగురి నేపథ్యం

ఈ మిషన్‌లో పాల్గొన్న నలుగురు వ్యోమగాముల గురించి ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే వారెవరు, వారి నేపథ్యం వివరాలేంటో తెలుసుకుందాం.

రీడ్ వైజ్‌మాన్ -- మిషన్ కమాండర్: వైజ్‌మాన్ అమెరికా నౌకాదళంలో అధికారిగా పనిచేశారు. 2009లో నాసాలో చేరిన ఆయనకు అంతరిక్షంలో 165 రోజుల అనుభవం ఉంది. ఈ మిషన్‌ను ఆయనే ముందుండి నడిపిస్తున్నారు.

విక్టర్ గ్లోవర్- పైలట్: ఈ మిషన్‌లో ఓరియన్ నౌకను నడిపించే బాధ్యత గ్లోవర్దే. ఈయన చంద్రుని పైకి వెళ్తున్న తొలి శ్వేత జాతీయేతర వ్యోమగామిగా చరిత్ర సష్టించారు. నౌకాదళంలో పైలట్‌గా పనిచేసిన అనుభవం ఈయనకు ఉంది. ఆ అనుభవమే. బాధ్యతను ఆయనకు అప్పగించేలా చేసింది.

క్రిస్టినా కోచ్- మిషన్ స్పెషలిస్ట్: మహిళా వ్యోమగాముల్లో అత్యధిక కాలం అంతరిక్షంలో గడిపిన రికార్డు ఈమె పేరిట ఉంది.

## అటార్నీ జనరల్ పదవి నుండి పామ్ బోండీని తొలగించిన ట్రంప్



వాషింగ్టన్ : యుఎస్ అటార్నీ జనరల్ పామ్ బోండీని ఆ పదవి నుండి ట్రంప్ యంత్రాంగం గురువారం తొలగించినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అంతర్జాతీయంగా వివాదాస్పదమైన లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధదించిన దర్యాప్తు పత్రాల నిర్వహణ సహా పలు అంశాలపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా తాను దర్యాప్తు ఎదుర్కోవాలని కోరుకున్న విమర్శకులు, ప్రత్యర్థులపై అభియోగాలు మోపడంలో బోండీ తగిన విధంగా వ్యవహరించకపోవడం ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేసినట్లు తెలి పాయి. పామ్ బోండీ పదవి నుండి తొలగింపబడిన రెండవ సీనియర్ అధికారి. మార్చి5న హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్‌ను ట్రంప్ పదవి నుండి తొలగించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ నిర్వహణ తీరుపైనా, ట్రంప్ వలసవిధాన అజెండాపై వచ్చిన తీవ్ర విమర్శలతో క్రిస్టీ నోమ్‌ను పదవి నుండి తొలగించారు.

యుఎస్ అటార్నీ జనరల్‌గా బోండీ తన పదవీ కాలంలో ట్రంప్ అజెండాకు గట్టి మద్దతుదారుగా నిలిచారు. న్యాయశాఖ తన దర్యాప్తులో వైట్‌హౌస్ నుండి స్వతంత్రంగా వ్యవహరించే సుదీర్ఘ సాంప్రదాయాన్ని ఇది నాశనం చేసింది. ట్రంప్ మిత్రులు, కొంతమంది రిపబ్లికన్ చట్టసభ్యులు సహా ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వచ్చిన విమర్శలు ఆమెను చుట్టుముట్టాయి. పలు రాజకీయ శక్తులు, కార్పోరేట్ అధిపతులు, ఆర్థిక సంస్థలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు, కుబేరులతో ఎప్‌స్టీన్ సంబంధాలను డోజ్ (అమెరికా న్యాయవ్యవస్థ ) జరిపిన దర్యాప్తు రికార్డులు వెల్లడికాకుండా అడ్డుకున్నారని, దుర్వినియోగం చేశారని ఆమెపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ అంశం ట్రంప్‌కు రాజకీయంగా తలనొప్పులు సృష్టించడంతో పాటు దశాబ్దాల క్రితం ముగిసిపోయిందని ఆయన ప్రకటించిన ఎప్‌స్టీన్‌తో సంబంధంపై తిరిగి నిశిత దర్యాప్తు చేపట్టేలా చేసింది. అయితే ఆమె తొలగింపు న్యాయశాఖలో భారీ మార్పులకు దారితీయవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకున్న వారిపై డోజ్‌ను ప్రయోగించే దిశగా నూతన యత్నాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

**అమెరికా ఆర్మీ చీఫ్ జనరల్ తొలగింపు**

అమెరికా ఆర్మీ చీఫ్ జనరల్ రాండీ జార్జ్‌ను కూడా తొలగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సీనియర్ అధికారుల పదోన్నతులు, సైనిక నిర్ణయాలపై నియంత్రణపై రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌తో ఏర్పడిన తీవ్ర విభేదాల కారణంగా రాండీ జార్జ్‌ను తొలగించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి.

చీఫ్ జనరల్ పదవికి రాజీనామా చేయాలన్న హెగ్సెత్ నిర్ణయంపై వెంటనే జార్జ్ రాజీనామా చేసినట్లు అధికారిక మీడియా వెల్లడించింది. పెంటగాన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. ఈ నిర్ణయంపై వివరణనివ్వలేదు. తన, ట్రంప్ విజన్‌కు దగ్గరగా ఉన్న వ్యక్తి ఆ పదవిలో ఉండాలని హెగ్సెత్ కోరుకున్నట్లు నివేదిక తెలిపింది.

## ఇరాన్‌తో యుద్ధం వేళ.. అమెరికా ఆర్మీ చీఫ్‌పై వేటు



ఇరాన్ పై భీకర దాడులు కొనసాగుతోన్న వేళ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా సైన్యాధిపతి జనరల్ ర్యాండీ జార్జ్‌ని పదవి నుంచి వైదొలగాలని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కోరగా, ఆయన వెంటనే వైదొలిగినట్లు సమాచారం. ఈ విషయాన్ని పెంటగాన్ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. ఆర్మీలోని అత్యున్నతస్థాయి అధికారిని పదవి నుంచి వైదొలగాలని హెగ్సెత్ కోరినట్లు తెలిపాయి. రక్షణ విభాగాన్ని పునరుద్ధరించేందుకు హెగ్సెత్ వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. అందులోభాగంగానే ఇప్పటివరకు డజను మందికి పైగా ఉన్నతస్థాయి జనరల్స్‌ను, అడ్మిరల్స్‌ను పదవి నుంచి తొలగించారు. పదాతిదళ అధికారి అయిన జార్జ్ వెస్ట్‌పాయింట్ మిలిటరీ అకాడమీ నుంచి గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. మొదట గల్ఫ్ యుద్ధంతో సహా ఇరాక్, అఫ్గానిస్థాన్‌లలో కూడా సేవలందించారు. జో బైడెన్ హయాంలో 2021-2022 వరకు రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌కు సహాయకుడిగా పనిచేశారు. గతేడాది ఫిబ్రవరిలో అనేకమంది ఉన్నతస్థాయి అధికారులను హెగ్సెత్ పదవి నుంచి తొలగించారు. నాడు జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్‌గా ఉన్న జనరల్ చార్లెస్ సీక్యూ బ్రౌన్‌పై ట్రంప్ వేటు వేశారు. అప్పటినుంచి ఉన్నతస్థాయి సైనిక జనరల్స్, అడ్మిరల్స్ ముందస్తు పదవీవిరమణ చేయడం లేదా బాధ్యతల నుంచి తొలగించడం వంటివి చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో తొలగింపుల నుంచి జార్జ్ బయటపడగా.. తాజాగా ఆయన కూడా పదవి నుంచి వైదొలిగారు. ఆకస్మిక పదవీ విరమణ నేపథ్యంలో అమెరికా సైన్యం.. ర్యాండీ సేవలను కొనియాడుతూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది.

**వ్యక్తిగత ఆయుధాలు తీసుకెళ్లేందుకు అనుమతి**

ఇదిలాఉండగా.. యూఎస్ దళాల రక్షణ కోసం హెగ్సెత్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సైనిక స్థావరా ల్లోకి వ్యక్తిగత ఆయుధాలు తీసుకెళ్లేందుకు సైనికులకు అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు. దళాల వ్యక్తిగత రక్షణను దృష్టిలోపెట్టుకొని ఈ అనుమతులు జారీ చేస్తున్నట్లు ఆయన ఓ వీడియోలో పేర్కొన్నారు.

## ఇరాన్ చర్చలకు రాకపోతే మరింత వినాశనాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది: ట్రంప్



టెహ్రాన్ : పశ్చిమాసియాలో యుద్ధం మరింత ముదిరింది. ఇరాన్‌లోని అల్బోర్జ్ ప్రాంతంలో గల అత్యంత ఎత్తైన 'బీ1' వంతెన లక్ష్యంగా అమెరికా - ఇజ్రాయెల్ దళాలు జరిపిన తాజా వైమానిక దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. 95 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దాడిలో సామాన్య పౌరులు పెద్ద సంఖ్యలో బలయ్యారని తెలుస్తోంది.ఉత్తర ఇరాన్‌లోని కరాజ్ నగరంలో ఉన్న ఈ బీ1 వంతెన.. ఆ దేశంలోని అత్యంత సంక్లిష్టమైన, ఎత్తైన నిర్మాణాలలో ఒకటిగా పేరుగాంచింది. ఈ వంతెనపై వరుసగా రెండుసార్లు క్షిపణి దాడులు జరిగాయి. మొదటి దాడి జరిగిన తర్వాత సహాయక చర్యలు చేపడుతుండగా, రెండవ దాడి జరిగినట్లు సమాచారం. మరణించిన వారిలో స్థానిక గ్రామాల నివాసితులతో పాటు, ప్రకృతి దినోత్సవం వేడుకల కోసం వంతెన సమీపంలో ఉన్న పర్యాటకులు కూడా ఉన్నారని సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడిని ధృవీకరిస్తూ, ఇరాన్ తన పద్ధతి మార్చుకోకపోతే మరిన్ని తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. 'ఇరాన్ లోని అతిపెద్ద వంతెన కూలిపోయింది, ఇరాన్ చర్చలకు రాకపోతే దేశం మరింత వినాశనాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది' అని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.మరోవైపు, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. 'పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేయడం శత్రువు నైతిక పతనాన్ని సూచిస్తుంది. ఇలాంటి చర్యలు ఇరానియన్ల ధైర్యాన్ని దెబ్బతీయలేవు' అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు, 'నిర్మాణంలో ఉన్న వంతెనలు సహా.. పౌర నిర్మాణాలపై దాడులు చేయడం వల్ల ఇరానియన్లు లొంగిపోరు. ఇది కేవలం అయోమయంలో ఉన్న శత్రువు ఓటమిని, నైతిక పతనాన్ని మాత్రమే తెలియజేస్తుంది. ప్రతి వంతెనను, ప్రతి భవనాన్ని అంతకంటే బలంగా తిరిగి నిర్మిస్తాం. కానీ ఒకటి మాత్రం ఎప్పటికీ తిరిగిరాదు.. అది అమెరికా ప్రతిష్టకు కలిగిన నష్టం...' అని అత్యంత ఘాటుగా ఇరాన్ విదేశాంగమంత్రి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు.

## పునర్నిర్మాణానికి నడుం బిగించండి

**- ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ**
**- ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సందేశం**



టెహ్రాన్ : అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరిం చడానికి నడుం బిగించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశిం చారు. ఇస్లామిక్ గణతంత్ర దినోత్సవం, జాతీయ ప్రకృతి దినం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఒక సందేశం విడుదల చేశారు. అమెరికా- ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌లోని మినాబ్ పాఠశాలపై జరిగిన దాడి గురించి మొజ్తాబా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో 186 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరికి నివాళిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అమెరికా ఏ దాడి చేసినా తిప్పికొడతాం : ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

టెహ్రాన్ : టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ గురువారం ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు.

## కువైట్ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై
## డ్రోన్ దాడి



కువైట్ సిటీ : జాతీయ ఆయిల్ శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ (కెయుఎన్ఎ) శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. నేటి ఉదయం మినా అల్-అహ్మదీ రిఫైనరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది.

ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్**



**దౌల్తాబాద్ (దుబ్బాక ), ఏప్రిల్0 3 నేటి మనదేశమ్** మెదక్ జిల్లాకు ప్రముఖ ప్రజాగాయకుడు గద్దర్ పేరు పెట్టాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల ఏప్రిల్ 6న హైదరాబాద్లో నిర్వహించనున్న "ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలు – గద్దర్ పునర్జన్మ" రాష్ట్ర స్థాయి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, ప్రజా యుద్ధ నౌకగా పేరుగాంచిన గద్దర్‌పై కాల్పులు జరిగిన ఏప్రిల్ 6 తేదీని ప్రతి సంవత్సరం "గద్దర్ పునర్జన్మ దినంగా" నిర్వహిస్తామని తెలిపారు. గద్దర్‌కు జన్మనిచ్చిన మెదక్ జిల్లాకు ఆయన పేరును నామకరణం చేయడం ద్వారా ప్రజా గాయకుడికి తగిన గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే రాష్ట్ర స్థాయి సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్ట రాజు, ప్రజా సంఘాల నాయకులు సతీష్, విష్ణు, మన్నె గణేష్, నవీన్, రాజు, మహేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పరీక్ష ఎన్నికకు పూర్తి ఏర్పాట్లు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, ఏప్రిల్ 3, నేటి మనదేశమ్:**మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్ తో కలిసి క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి బి-ఫామ్ జారీకి సంబంధించి ఫామ్-ఎ (అధికార ప్రతినిధి అధికరణ పత్రాలు)ను స్వీకరించారు. ఎన్నికల హాల్‌ను పరిశీలించి, బారికేడింగ్, భద్రతా ఏర్పాట్లు, సదుపాయాలను తనిఖీ చేసి ఎ.సి.పి. , ఎస్.ఐ. లతో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా- కలెక్టర్ రాజర్షి షా

**-జిల్లా నూతన కమిటీ ఎన్నిక.**



**అదిలాబాద్ ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షా నీ మర్యాదపూర్వకంగా కలిసివినతి పత్రాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతనంగా ఎన్నుకొబడిన జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్ ,ప్రధాన కార్యదర్శి మేడపట్ల సాయన్న, ఉపాధ్యక్షులు పసుపుల స్వామి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా అర్హులైన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయడం తోపాటు హెల్త్ కార్డులు అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇల్లు,ఇంటి స్థలాలు ఇవ్వవలసిందిగా కోరారు. దీనిలో భాగంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న సందర్భంలో అటాక్స్ కమిటీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అని బరోసా ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన వారిలో జిల్లా అధ్యక్షులుగా రాగం సుభాష్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెడపట్ల సాయన్న జిల్లా ఉపాధ్యక్షుడిగా పసుపుల స్వామి,కోశాధికారిగా అమృత్,గౌరవ అధ్యక్షుడు కదం నరేష్ ,ప్రచార కార్యదర్శిగా మిలింద్,సహాయ కార్యదర్శిగా అరక సంతోష్ ,సభ్యులు దీపక్ ఏముర్లవారు,చిట్యాల రాజేశ్వర్, అనిల్ పవర్,ఏ మోహన్,శంకర్, మహేష్ ,బి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు "దొడ్డి కొమురయ్య"

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల, ఏప్రిల్ 3, నేటి మనదేశమ్:**నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమ అధికారులు, యాదవ, కురుమ కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటి చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా నిర్వహణ కి పటిష్ట మైన బందోబస్తు

:

**బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్**

**మందమర్రి ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )**రేపు క్యాతనపల్లి మున్సిపాలిటిలో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయబడినవి. ఈ సందర్భంగా బందోబస్తు కి ఏసీపీ -04,సీఐ - 23, ఎస్ ఐ - 46, ఏ ఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్ - 98, పోలీస్ కానిస్టేబుల్ -167, మహిళా పోలీస్ సిబ్బంది -49, స్పెషల్ పార్టీ సిబ్బంది - 38, హోం గార్డ్స్ -60 మొత్తం 485, 4 టిజీ ఎస్ పి ఫ్లాటన్ లు విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి బెల్లంపల్లి ఏసీపీ.కిరణ్ కుమార్.ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ఎన్నిక సందర్భంగా శాంతి భద్రతలను కచ్చితంగా పాటించాలి. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలి. డ్యూటీ ప్రదేశం నుండి ఎట్టి పరిస్థితి అనుమతి లేకుండా విడిచి వెళ్ళకూడదు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. విధుల్లో అప్రమత్తంగా ఉండి సమయానుకూలంగా ప్రవర్తించాలి. అనవసరంగా ప్రజలతో వాగ్వాదాలకు దిగకూడదు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించకూడదు. ఎన్నిక ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తగినన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు.

# దీపాయంపల్లిలో ఎఫ్ఎండీ టీకా శిబిరం

**- గ్రామస్థుల నుండి విశేష స్పందన**



**దౌల్తాబాద్(దుబ్బాక), ఏప్రిల్ 03 నేటి మనదేశమ్** దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో పశువుల ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఎఫ్ఎండీ) నివారణకు ప్రత్యేక టీకా శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ పశు పాలకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పశువులకు టీకాలు వేయించారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఎన్. శామయ్య, పీ. నర్సింహులు పాల్గొని ఆవులు, ఎద్దులు, గేదెలు, దూడలకు ఎఫ్ఎండీ నివారణ టీకాలు అందించారు. అంతేకాకుండా పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. పశువుల్లో నోటి పుండ్లు, కాళ్ల వద్ద గాయాలు, జ్వరం, ఆహారం తీసుకోకపోవడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్వేల్ దుర్గేష్ మాట్లాడుతూ... పశువులు రైతుల ఆర్థిక బలం అని, వాటి ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న టీకా కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల సహకారంతో విజయవంతంగా సాగింది.

# తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఘనంగా జయంతి వేడుకలు



**హుస్నాబాద్ ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అధ్యక్షులు సూర ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు సాయుధ తెలంగాణ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రజలను కట్టు బానిసలుగా మలుస్తున్న రోజుల్లో నైజాం రజా కార్లకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసారని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు అలాగే హుస్నాబాద్ పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి ప్రేమ్ కుమార్ మేకల ఒదయ్య. కోట అశోక్. ఐలయ్య. సదయ్య. మల్లేష్. గడ్డం కొమురయ్య. గుంటి వెంకటస్వామి రంజితు శ్రీధర్ వేణు తదితరులు పాల్గొన్నారు

# నేమం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారం వేగం - శబరీనాథన్ కి ఎమ్మెల్యే మదన్ మోహన్ మద్దతు



**కామారెడ్డి,కేరళ ఏప్రిల్ 03. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**కేరళం రాష్టం, తిరువనంతపురం జిల్లా, నేమం నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. యుడిఎఫ్ కాంగ్రెస్ అభ్యర్థి శబరీనాథన్ తరఫున ప్రచారం ఊపందుకుంది. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొని పార్టీకి బలమైన మద్దతు తెలిపారు. ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక ప్రజలను కలిసి, శబరీనాథన్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీదేనని, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ఈసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

# మేడ్చల్-మల్కాజిగిరి కాంగ్రెస్‌లో కొత్త బృందం

**నియామకాలతో ఉత్సాహం, నాయకుల సత్కారం**



**శామీర్ పేట, ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )**మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు చేపట్టడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లా ఉపాధ్యక్షుడిగా వేముల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఇటిక్యాల కృష్ణ రెడ్డి, ఏనుగు జిలేందర్ రెడ్డి, కార్యదర్శిగా ఉదండపురం సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా నియమితులైన నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఆర్టిఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి కూడా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపెట్ శ్రీనివాస్, తుంగతుర్తి రవి, బొమ్మక్ శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రామస్వామి ముదిరాజ్, అలియా బాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, శివ శంకర్, బత్తుల రాజు గౌడ్, బద్రి హేమంత్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరతతోఇంటి ఆవరణలో గ్యాస్ సిలిండర్లు చోరి:

**హుస్నాబాద్ ఏప్రిల్ 03 నేటి మనదేశమ్:**సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఓ ఇంటి ఆవరణలో ఉన్న రెండు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని దుండగలు ఎత్తుకెళ్లారు. గత 25 ఏళ్లుగా ఐఓసీ నిబంధనల ప్రకారం ఇంటి ఆవరణలో గ్యాస్ సిలిండర్లు పెట్టి కిచెన్ లోని స్టవ్ కు పైప్ తో కనెక్షన్ ఇచ్చి వాడుకుంటున్నట్లు ఇంటి యజమాని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరతతో పలుచోట్ల ఇంటి ఆవరణలో పెట్టుకుంటున్న గ్యాస్ సిలిండర్లు చోరికి గురవుతున్నాయి అన్నారు,గ్యాస్ కొరతతోనే ఇంటి ఆవరణలో ఉన్న రెండు గ్యాస్ సిలిండర్లను ఎత్తుకెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేశారు. రాత్రి 11 గంటల వరకు గ్యాస్ సిలిండర్లు ఉన్నాయని, ఉదయం నాలుగు గంటలకు లేచి చూసేసరికి లేవని వాపోయారు. గ్యాస్ సిలిండర్ల చోరీ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ ప్రతినిధి )** స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు

## దొడ్డు కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**
**దొడ్డి కొమరయ్య ఆశయాల స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3:- (నేటి మన దేశమ్)**దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమరయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య వంటి మహనీయుల ఆశయాలను సాకారం చేయడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాంది పలికిన అమరవీరుడు,రైతాంగ గళంగా నిలిచిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను ఘనంగా సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**అదిలాబాద్ ఏప్రిల్ 03 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**శుక్రవారం రోజు ఈ నెల 6 న బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణా రావు,మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నేడు విచ్చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు,జిల్లా అధికారులు,డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది.

## కల్లు గీత కార్మికుడి పొట్ట కొట్టిన దుండగులు - 8 ఈత చెట్లు దహనం.



**మధిర ప్రతినిధి /ముదిగొండ, ఏప్రిల్ 3, నేటి మన దేశమ్.**మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని హనుమంతుడి బండ ఎదురుగా ఉన్న శివారులో, కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అల్లాడి ప్రసాద్ కు చెందిన 8 ఈత చెట్లను గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టి తగలబెట్టారు.వివరాల్లోకి వెళ్తే కల్లు గీత వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రసాద్ గౌడ్, ప్రతిరోజూ ఆ చెట్ల నుండి కల్లు గీస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రస్తుతం కల్లు పారుతున్న (కల్లు అయ్యే) సమయంలో, ఈత చెట్లకు నిప్పు పెట్టడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. తన కళ్ల ముందే జీవనోపాధి దెబ్బతినడంతో బాధితుడు అల్లాడి ప్రసాద్ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని మరియు తనకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు. స్థానిక కల్లు గీత సహకార సంఘం సువర్ణాపురం సొసైటీ అధ్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. కష్టపడి పని చేసుకునే వ్యక్తికి ఇంతటి నష్టం కలిగించడం అత్యంత హేయమైన చర్య అని వారు పేర్కొన్నారు.

## మహిళలను అవమానిస్తున్నాడంటూ ఉపసర్పంచ్‌పై: సభ్యురాలి ఫిర్యాదు




**హుస్నాబాద్ ఏప్రిల్ 03 నేటి మనదేశమ్ :** హుస్నాబాద్ మండలం సముద్రాల గ్రామంలో ఉపసర్పంచ్ వేల్పుల సింగరయ్య మహిళలను అవమానించే విధంగా మాట్లాడుతున్నాడని ఆరోపిస్తూ మాజీ వార్డు సభ్యురాలు వేల్పుల బాలవ్వ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్‌కు ఆమె ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇటీవల నిర్వహించిన గ్రామసభలో మహిళా సంఘాల వ్యవహారాలపై ప్రశ్నించిన సందర్భంగా ఉపసర్పంచ్ వేల్పుల సింగరయ్య మహిళలను కించపరిచేలా, అవమానకరంగా మాట్లాడినట్లు బాలవ్వ ఆరోపించారు. తాను జీవన జ్యోతి స్వయం సహాయక సంఘం సభ్యురాలిగా గ్రామ సంఘంలో కార్యదర్శిగా పనిచేసినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో వార్డు సభ్యురాలిగా పోటీ చేయడానికి కార్యదర్శి పదవికి రాజీనామా చేసినప్పటికీ, తన స్థానంలో ప్రస్తుతం ఎవరు కొనసాగుతున్నారో అడిగినా అధికారులు సమాధానం చెప్పలేదని విమర్శించారు.ఈ విషయంపై గ్రామసభలో ప్రశ్నించగా ఉపసర్పంచ్ తనను వ్యక్తిగతంగా దూషిస్తూ మహిళలను తక్కువ చేసి మాట్లాడినట్లు బాలవ్వ తెలిపారు. మహిళా సంఘాల వ్యవహారాల్లో పారదర్శకత లేకుండా వ్యవహరిస్తూ, మహిళలకు అవకాశాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు.మహిళలను అవమానించే విధంగా మాట్లాడిన ఉపసర్పంచ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాలవ్వ డిమాండ్ చేశారు. సమస్యను పట్టించుకోకపోతే ఉన్నతాధికారులు అయిన పీఓ తదితర అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## దొడ్డు కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయం

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**
**దొడ్డి కొమరయ్య ఆశయాల స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3:- (నేటి మన దేశమ్)**దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమరయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య వంటి మహనీయుల ఆశయాలను సాకారం చేయడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాంది పలికిన అమరవీరుడు,రైతాంగ గళంగా నిలిచిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు దొడ్డి కొమరయ్య

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (నేటి మన దేశమ్)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుడు దిడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి దామోదర రాజనరసింహ, స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతుల హక్కుల కోసం అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు దిడ్డి కొమరయ్య అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కొనియాడారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. రైతాంగ హక్కుల సాధనలో ఆయన చూపిన ధైర్యసాహసాలు ఎప్పటికీ మరువలేనివని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన ఆశయాలు మార్గదర్శకమని అన్నారు. రైతాంగ హక్కుల సాధనలో ఆయన చూపిన ధైర్యసాహసాలు ఎప్పటికీ మరువలేనివని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన ఆశయాలు మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , డా.శ్రీహరి ,పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, లాడే మల్లేశం మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు .

## వేములవాడ పట్టణ సుందరీకరణే లక్ష్యం

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



**వేములవాడ, ఏప్రిల్ 03: నేటి మన దేశమ్ ప్రతినిధి**వేములవాడ మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో పట్టణాభివృద్ధిపై పాలకవర్గం ప్రత్యేక దృష్టి సాదించింది. ముఖ్యంగా రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని పంచేలా గుడి చెరువును అభివృద్ధి చేసే పనులు వేగవంతమయ్యాయి. చెరువులోకి పట్టణంలోని మురికి నీరు చేరకుండా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గుడి చెరువు నుండి మూల వాగు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం పరిశీలించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పవిత్రమైన గుడి చెరువు కలుషితం కాకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఇందుకోసం ఎమ్మెల్యే చొరవతో భారీ నిధులతో డ్రైనేజీ మళ్లింపు పనులు చేపట్టామన్నారు. పనులు పూర్తయిన తర్వాత గుడి చెరువు పర్యాటక కేంద్రంగా మారుతుందని, పట్టణ సుందరీకరణలో ఇది కీలకమని ధీమా వ్యక్తం చేశారు. ?వార్డుల వారీగా సమస్యల పరిష్కారంతో పాటు పట్టణ ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను ఆధునీకరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ తనిఖీలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, 17వ వార్డు కౌన్సిలర్ ముత్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఎస్ఆర్ఎస్ఎం 2025-26



**పెద్దపల్లి ఏప్రిల్ 3 నేటి మన దేశమ్ (ప్రతినిధి )**ఎన్‌టిపిసి రామగుండం, తెలంగాణలో అత్యంత ఉత్సాహంతో, క్రీడాస్ఫూర్తితో ఎస్ఆర్ఎస్ఎం 2025-26 ముగిసింది. ఈ ముగింపు వేడుకకు చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా విచ్చేసి, సీనియర్ అధికారులు, ప్రముఖులు మరియు వివిధ స్టేషన్ల నుండి ఉత్సాహభరితమైన క్రీడాకారిణులతో కలిసి కార్యక్రమాన్ని అలంకరించారు. ఈ బహుళ-రోజుల క్రీడా కార్యక్రమంలో ఎస్ఆర్హెచ్క్యూ, సింహాద్రి, ఎన్టీఈసీఎల్ వల్లూరు, కుడ్గి, రామగుండం మరియు తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లు వాలీబాల్ (పురుషులు), బాస్కెట్‌బాల్ (మహిళలు) మరియు స్విమ్మింగ్ (పురుషులు, మహిళలు) విభాగాలలో చురుకుగా పాల్గొన్నాయి. ఈ కార్యక్రమం దక్షిణ ప్రాంతం అంతటా ఉద్యోగుల మధ్య స్నేహభావం, జట్టుకృషి, ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని విజయవంతంగా పెంపొందించింది. ముగింపు వేడుకలో, విజేతలు మరియు రన్నరప్‌ల అద్భుతమైన ప్రదర్శన, అంకితభావాన్ని గుర్తించి, వారికి ట్రోఫీలు, పతకాలు, అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించినందుకు పాల్గొన్న వారందరినీ, నిర్వాహకులను ముఖ్య అతిథి అభినందించారు. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు, అనంతరం ధన్యవాదాల సమర్పణతో ఈ కార్యక్రమం ఉత్సవభరితంగా ముగిసింది, తద్వారా ఎస్ఆర్ఎస్ఎం 2025-26 విజయవంతంగా ముగిసింది.

## ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుళ్ళు వారి స్వంత జిల్లాల్లో పని చేయకూడదు అన్న నిబంధన ను ఎత్తి వేయాలి

**ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియా ముఖంగా వినతి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (నేటి మన దేశమ్)** ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుళ్ళ సాధారణ బదిలీలలో భాగంగా ఐదురోజుల క్రితం ఎక్సైజ్ శాఖ బదిలీ నిబంధనల ను విడుదల చేసింది. ఈ నిబంధన ల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్లు ఇప్పటి వరకు పనిచేస్తున్న, వారి స్వంత జిల్లాలలో పనిచేయకూడదని 8 (ట) క్లాజ్ ను చేర్చారు. కింది స్థాయి ఉద్యోగుల విషయం లో ఇలాంటి నిబంధన విధించడం సరైంది కాదు. ఈ నిబంధన వల్ల సంగారెడ్డి జిల్లాలోని 150 మంది కానిస్టేబుళ్ల కుటుంబాలు, రాష్ట్ర వ్యాప్తంగా 3000 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రెండు సంవత్సరాల్లో రిటైర్ అయ్యే హెడ్ కానిస్టేబుళ్ళు సైతం ఈ నిబంధన వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. కుటుంబాలకు దూరంగా ఉండటం తో పాటు, వారి పిల్లల చదువుల పై సైతం తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకుని మానవతా దృక్పథం తో ఈ 8 (ట) నిబంధను వెంటనే తొలగించాలని, ఈ విషయం లో పునరాలోచించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను మీడియా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను.సంగారెడ్డి జిల్లా లో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ళు 150 మంది నా దగ్గర కు వచ్చి నన్ను కలిసి వారి సమస్యను విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళమని వారు నాకు వ్విజ్ఞప్తి చేశారు.సమయాభావం ,అత్యవసర పరిస్థితి ఉన్నందున వెంటనే ఈ సమస్యను పరిశీలించి నిబంధన ను ఎత్తి వేయాలని , ఎవరికి ఇబ్బంది కలగకుండా బదిలీలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి లను మీడియా ముఖంగా కోరుతున్నాను అన్నారు.

## దేశంలోనే తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించింది

**సిద్ధాంతమే బిజెపికి శ్రీరామరక్ష**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాపరామకృష్ణ**



**వేములవాడ, ఏప్రిల్ 3: నేటి మన దేశమ్ ప్రతినిధి** ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని, వరుసగా 3సార్లు కేంద్రంలో, దేశంలోనే తిరు శక్తిగా అవతరించిందని,పార్టీ సిద్ధాంతం, జాతీయవాదమే బిజెపికి శ్రీరామరక్ష అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల భాగంగా బిజెపి శ్రేణుల శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజీరైన ఆయన మాట్లాడుతూ నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీ వరల్డ్ లార్జెస్ట్ పార్టీ అని అన్నారు. పట్టణ అధ్యక్షుడు రా పెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు కేంద్రంలో మనం మోడీ ప్రభుత్వం ఉందంటే దానికి ప్రధాన కారణం ప్రజల్లో బిజెపి పట్ల ఉన్న అభిమానం నమ్మక మే న న్నారు . ప్రపంచం లో నే అతిపెద్ద మరియు క్రమశిక్షణ కలిగిన పార్టీగా బీజేపీ ఉందని అన్నారు ఈ శిక్షణ తరగతులు రెండు రోజులు కొనసాగుతాయని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ మనశీ బీజేపీ పార్టీ లో ఉండడం గొప్పతనం గా భావించాలి ఎలాంటి స్వార్థలు లేని రాజకీయ పార్టీ జనసంఘ్ పార్టీగా 2 సీట్లతో మొదలైన పార్టీ ఈ రోజు భారత దేశం లో అధికారం లోకి రావడం మన పార్టీ క్రమశిక్షణ కు నిదర్శనం అన్నారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పాటుపడిన నాయకుల గురించి అందరికీ తెలుసునని, పండిట్ దీన్ దయాల్ చరిత్ర గురించి అందరికీ తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, లింగంపల్లి శంకర్ కౌన్సిలర్స్ చిన్న ముత్యం, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల మల్లికార్జున్ కోలా కృష్ణ స్వామి, రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం పిన్నింటి హనుమాన్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడి ఉపాధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, అన్నం నరసయ్య కొన్నాళ్ల రఘుపతి, గుడిసె మనోజ్, నామాల శేఖర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com